WWW.KALAMNIGHA.COM

# కలం నిఘా

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : మంగళవారం, 4 జూన్ 2024

సంపుటి: 14, సంచిక: 60, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## ట్రాక్టర్ బోల్తాపడి.. 13 మంది మృతి

మధ్యప్రదేశ్‌లోని రాజ్‌గఢ్ జిల్లాలో పెళ్లి బృందంతో వెళ్తున్న ట్రాక్టర్



02

## తెలంగాణలోకి రుతుపవనాలు


మూడు రోజులపాటు భారీ వర్షాలు

02








భారత్ ఓటర్లు ఐరోపా సమాఖ్యలోని 27 దేశాల ఓటర్ల కంటే 2.5 రెట్లు ఎక్కువ

ఎన్నికలను 68,763 బృందాలు పర్యవేక్షించగా, నాలుగు లక్షల వాహనాలను ఉపయోగించారు

ఎన్నికల్లో ఓటేసిన 64.2 కోట్ల మంది భారతీయులు

ఓటు హక్కు వినియోగించుకున్న31.2 కోట్ల మహిళలు

జీ7 దేశాల్లోని మొత్తం ఓటర్ల కంటే 1.5 రెట్లు ఎక్కువ

ప్రపంచ రికార్డు సృష్టించిన భారత్ ఓటింగ్ విధానం

ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య పక్రియ

ఓటేసిన వారికి ధన్యవాదాలు తెలిపిన ఇసి

మీడియా సమావేశంలో కేంద్ర ఎన్నికల ప్రధానాధికారి రాజీవ్ కుమార్

**న్యూఢిల్లీ జూన్ 3(నిఘా న్యూస్):** ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య పక్రియను విజయవంతంగా నిర్వహించినట్లు కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్‌కుమార్ తెలిపారు. ఈ ఎన్నికల్లో 64.2 కోట్ల మంది ఓటు వేయడంతో మనం ప్రపంచ రికార్డు సృష్టించినట్లు వెల్లడించారు. మంగళవారం వెలువడనున్న సార్వత్రిక ఎన్నికల ఫలితాల కోసం యావత్ దేశం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది. ఈ సమయంలో కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం ప్రత్యేకంగా విరీడియా సమావేశం ఏర్పాటు చేసింది. ఎన్నికల ముగింపుపై ఈసీ ఇటువంటి సమావేశాన్ని ఏర్పాటుచేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈసందర్భంగా కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్‌కుమార్ మాట్లాడుతూ దేశంలో చరిత్రాత్మక మిగతా2లో..

## వాటర్ ట్యాంక్‌లో మృత దేహం

పదిరోజులుగా అదేనీటిని తాగిన పట్టణ ప్రజలు

తప్పిపోయిన ఆవుల వంశీ బాడీగా గుర్తింపు

ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్న కెటిఆర్



నల్లగొండ జూన్ 3(నిఘా న్యూస్): నల్లగొండ మున్సిపాలిటీలోని 11 వార్డు పాతబస్తీ హిందూపూర్ వాటర్ ట్యాంకులో అనుమానాస్పద స్థితిలో మృతదేహం లభించడం స్థానికంగా కలకలం రేపింది. వాటర్ ట్యాంకులో వాటర్ చెక్ చేయగా అందులో డెడ్ బాడీ ప్రత్యక్షమైంది. వెంటనే మున్సిపాలిటీ సిబ్బంది మృతదేహాన్ని వెలికి తీశారు. హనుమాన్ నగర్‌కు చెందిన ఆవుల వంశీగా గుర్తించారు. అతడు పది రోజుల క్రితం నుంచి కనిపించకపోవడంతో మిస్సింగ్ కేసు నమోద్కెయింది. అయితే అతడు ఆత్మహత్య చేసుకున్నా డా, లేక ప్రమాదవశాత్తు అందులో పడిపోయాడా మిగతా2లో..

## తెలంగాణలో... ఓట్ల లెక్కింపు భారీ ఏర్పాట్లు



హైదరాబాద్ జూన్ 3(నిఘా న్యూస్): తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ కోసం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేసారు. మంగళవారం తెలంగాణ సహా దేశవ్యాప్తంగా ఉదయం 8 గంటలకు కౌంటిగ్ స్టార్ట్ అవుతుంది. 17 నియోజకవర్గాల్లో ఓట్ల లెక్కింపును పకడ్బందీగా చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 34 ప్రదేశాల్లో కౌటింగ్ కేంద్రాలు ఏర్పాటు మిగతా2లో..



## సోషల్ మీడియాపై నిరంతరం నిఘా

పుకార్లను ప్రచారం చేసే వారిపై పిడి యాక్ట్

02

బెదిరింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు

నిరంతరం నిఘా పెట్టామని తెలిపిన డిజిపి

## పిన్నెల్లిని ఆ... పరిసరాల్లోకి రానివ్వకండి

కౌంటింగ్ కేంద్రాలకు వెళ్లకుండా సుప్రీం ఆంక్షలు

02






## ఏపీలో భారీ బందోబస్తు

రాష్ట్ర వ్యాప్తంగా 33 ప్రాంతాల్లో 375 కౌంటింగ్ హాల్స్

ఎపి ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ

కౌంటింగ్ కేంద్రాల వద్ద భారీగా బలగాలు

మద్యం దుకాణాల మూసివేతకు ఆదేశాలు

**అమరావతి జూన్ 3(నిఘా న్యూస్):** దేశవ్యాప్తంగా మంగళవారం కౌంటింగ్ జరగనుంది. సాయంత్రం నాటికి పూర్తిస్థాయిలో ఫలితాలు వెలువడ నున్నాయి. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌లో ఓట్ల లెక్కింపు ఉత్కంఠ రేపుతోంది. అయతే ఎన్నికల పోలింగ్ అనంతరం జరిగిన హింసతో ఏపీ వ్యాప్తంగా పెద్దఎత్తున కేంద్ర బలగాల మోహరించారు. ఎక్కడ మిగతా2లో..

## ఇసి నిర్ణయాలపై... జోక్యం చేసుకోలేమన్న సుప్రీం


వైకాపా పిటిషన్‌ను తోసిపుచ్చిన న్యాయస్థానం




న్యూఢిల్లీ జూన్ 3(నిఘా న్యూస్) వైకాపాకు మరో ఎదురుదెబ్బ తగలింది. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు వ్యవహారంలో ఇసి నిర్ణయాలపై జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం నియమాలపై జోక్యం చేసుకోబోమన్న హైకోర్టు డివిజన్ బెంచ్ ఉత్వర్వులపై వైకాపా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. విచారణ చేపట్టిన అత్యున్నత మిగతా2లో..

## ఓట్ల లెక్కింపుపై రేవంత్ సమీక్ష

కౌంటింగ్ ఏజెంట్లు నిర్లక్ష్యంగా ఉండరాదని హెచ్చరిక



**హైదరాబాద్ జూన్ 3(నిఘా న్యూస్):** లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు సమయంలో కాంగ్రెస్ అభ్యర్థులు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని టీపీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. లోక్‌సభ అభ్యర్థులు, ఇన్‌ఛార్జ్ మంత్రులు, ఏఐసీసీ సెక్రటరీలతో ఆయన జూమ్ సమావేశం నిర్వహించారు. కౌంటింగ్ సమయంలో అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలి. పోటాపోటీ ఉన్న నియోజకవర్గాల్లో నిర్లక్ష్యం వద్దు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు పూర్తయ్యాకే ఈవీఎంల కౌంటింగ్ జరుగుతుంది. ఈ విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలి. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి చిత్తశుద్ధి, నిబద్ధత ఉన్నవారిని మాత్రమే ఏజెంట్‌గా పంపాలి. సీనియర్ నాయకులను కూడా కౌంటింగ్ సెంటర్లకు తీసుకెళ్లేలా చూడాలి. ప్రతి రౌండ్ కౌంటింగ్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ప్రతి ఒక్కరి దగ్గరా 17సీ లిస్ట్ ఉండేలా చూసుకోవాలి. ఈవీఎం ఓట్లకు, 17సీ లిస్ట్ ఓట్లకు తేడా వస్తే అక్కడే ఎన్నికల అధికారులకు మిగతా2లో..

## గడ్కరి హామీలు బుట్ట దాఖలు

దేశవ్యాప్తంగా భారీగా పెరిగిన టోల్ చార్జీలు

02



## లిక్కర్ కేసులో 1100 కోట్ల వ్యాపారం

కవిత జ్యుడిషియల్ కస్టడీ జులై 3 వరకు పొడిగింపు

ఆధారాలను ధ్వంసం చేసిన కవిత ఛార్జిషీటులో పేర్కొన్న ఇడి

**న్యూఢిల్లీ జూన్ 3(నిఘా న్యూస్):** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితురాలిగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు రౌస్ అవెన్యూ కోర్టు జ్యుడీషియల్ కస్టడీ పొడిగించింది. జూన్ 7వ తేదీ వరకు జ్యుడీషియల్ కస్టడీ పొడిగించింది. మళ్లీ తిరిగి జూన్ 7న కవితపై సీబీఐ చార్జ్‌షీట్ దాఖలు చేయనున్నది. మరోవైపు ఈడీ కేసులో కవిత జ్యుడీషియల్ రిమాండ్‌ను జుల్కై 3 వరకు న్యాయస్థానం పొడిగించింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ సప్లిమెంటరీ చార్జ్‌షీట్‌లో కీలక అంశాలను కోర్టు ముందు మిగతా2లో..



## నటి హేమ అరెస్టు... రిమాండ్‌కు తరలింపు

నేను ఏ పాపం ఎరుగను

నా రక్తం శాంపిల్స్ ఇప్పుడే తీసుకున్నారు

మీడియాపై మండిపడిన నటి

రేవ్ పార్టీలో కీలంక సూత్రధారిగా పోలీసుల అనుమానం

**హైదరాబాద్ జూన్ 3(నిఘా న్యూస్):** బెంగళూరు రేవ్ పార్టీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. నటి హేమను అనేసి చేసిన పోలీసులు వైద్య పరీక్షల అనంతరం జడ్జి ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆమెకు రిమాండ్ విధించిన కోర్టు. ఈ కేసులో టాలీవుడ్ నటి హేమను బెంగళూరు మిగతా2లో..



## ట్రాక్టర్ బోల్తాపడి 13 మంది మృతి

**భోపాల్ జూన్ 3(నిఘా న్యూస్):** మధ్యప్రదేశ్‌లోని రాజ్‌గఢ్ జిల్లాలో ఆదివారం రాత్రి ఘోర ప్రమాదం సంభవించింది. పెళ్లి బృందంతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో 13 మంది మృతి చెందగా, మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో నలుగురు చిన్నారులు ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్న ఇద్దరిని భోపాల్ తరలించినట్లు అధికారులు తెలిపారు. రాజస్థాన్‌లోని మోతీపురాకు చెందిన 30 మంది మధ్యప్రదేశ్‌లోని కులంపూర్‌లో జరిగే పెళ్లికి ట్రాక్టర్‌లో బయలుదేరగా రాజ్ గఢ్ జిల్లాలోని పీప్ లోడీ సవిరీపంలోకి రాగానే ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడిరదని పోలీసులు వెల్లడిరచారు. ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఎంపీ సీఎం మోహన్ యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఘటనా స్థలంలో రాజ్ గఢ్ జిల్లా కలెక్టర్, ఎస్పీ, మంత్రి నారాయణ్ సింగ్ సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారని సీఎం తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని వెల్లడిరచారు. అటు, రాజస్థాన్ సీఎం భజన్ లాల్ శర్మ కూడా ఈ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అక్కడి అధికారులు, పోలీసులతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నామని అన్నారు.

## పిన్నెల్లిని ఆ... పరిసరాల్లోకి రానివ్వకండి

**న్యూఢిల్లీ జూన్ 3(నిఘా న్యూస్):** వైకాపాకు చెందిన మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి సుప్రీంకోర్టు షాక్ ఇచ్చింది. ఆయనపై ఆంక్షలు విధించింది. ఓట్ల లెక్కింపు రోజు కౌంటింగ్ కేంద్రంలోకి పిన్నెల్లి వెళ్లొద్దని ఆదేశించింది. పాల్వాయిగేటు తెదేపా పోలింగ్ ఏజెంట్ నంబూరి శేషగిరిరావు ఇటీవల దాఖలు చేసిన పిటిషన్లపై న్యాయస్థానం విచారణ జరిపింది. అనంతరం సుప్రీంకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది.

ఈనెల 6 వరకు పిన్నెల్లిని అరెస్టు చేయొద్దంటూ హైకోర్టు ఇచ్చిన వెసులుబాటు ఎత్తివేయాలని శేషగిరిరావు పిటిషన్లలో పేర్కొన్నారు. ఈవీఎం ధ్వంసంతో పాటు హత్యాయత్నం చేశారని.. తనకు ప్రాణహాని ఉందని తెలిపారు. కౌంటింగ్ రోజు కూడా ఆయన హింసకు పాల్పడే ప్రమాదం ఉందన్నారు. మరోవైపు చంద్రగిరి వైకాపా అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. చంద్రగిరి నియోజకవర్గంలో ఫారం 17ఏ, ఇతర డాక్యుమెంట్ల విషయాన్ని మరోసారి పరిశీలించాలని నాలుగు కేంద్రాల్లో రీపోలింగ్ జరపాలని ఆయన పిటిషన్ వేశారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. దీనిలో జోక్యం చేసుకునేందుకు కారణాలేవిరీ కనిపించట్లేదని పేర్కొంది. పోలింగ్ రోజు చంద్రగిరి నియోజకవర్గంలో నాలుగు పోలింగ్ బూత్‌లో అక్రమాలు జరిగాయని మోహిత్ రెడ్డి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఆయన పిటిషన్ దాఖలు చేశారు.

## నటి హేమ అరెస్టు... రిమాండ్ కు తరలింపు

(మొదటిపేజీ తరువాయి)


పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. సోమవారం నాలుగు గంటల సమయంలో బెంగళూరు సీసీబీ పోలీసులు హేమను అదుపులోనికి తీసుకోవడం జరిగింది. గత నెల 20న బెంగళూరులో జరిగిన రేవ్ పార్టీలో హేమ పాల్గొన్న సంగతి తెలిసిందే. అయితే.. అబ్బే తాను పాల్గొనలేదని, అదంతా ఫేక్ అని నానా రచ్చ చేసింది. ఆ తర్వాత ఫొటోలతో సహా పోలీసులు రిలీజ్ చేయడంతో కంగుతిన్న హేమ.. ఎట్టకేలకు ఒప్పేసుకుంది. ఈ క్రమంలోనే పార్టీకి హాజరైన అందరికీ డ్రగ్స్ టెస్ట్ చేయడం.. ఇందులో హేమతో పాటు మొత్తం 86 మందికి, అందులోనూ తెలుగు వారందరికీ పాజిటివ్ వచ్చింది. అప్పడిక రంగంలోకి దిగిన పోలీసులు పాజిటివ్ వచ్చిన వారందరికీ నోటీసులు ఇవ్వడం.. విచారణకు హాజరుకావాలని ఆదేశించారు. ఆ సమయంలో తనకు వైరల్ ఫీవర్ వచ్చిందని.. విచారణకు హాజరుకాలేనని కొద్దిరోజులు సయం కావాలని హేమ అడిగింది. సమయం ఇచ్చినప్పటికీ విచారణకు రాకపోవడంతో బెంగళూరు నుంచి వచ్చి అదుపులోనికి తీసుకున్నట్లు తెలుస్తోంది.

## ఓట్ల లెక్కింపుపై రేవంత్ సమీక్ష

(మొదటిపేజీ తరువాయి)

ఫిర్యాదు చేయాలి. అభ్యర్థులందరూ వీటిపై అవగాహనతో ఉండాలని రేవంత్ సూచించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలోకి రుతుపవనాలు



**హైదరాబాద్ జూన్ 3 (నిఘా న్యూస్):** తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. నాగర్‌కర్నూల్, గద్వాల్, నల్గొండలో ప్రవేశించడంతో పాటు రాష్ట్రంలో చురుగ్గా కదులుతున్నాయి. సాధారణంగా జూన్ రెండో వారంలో తెలంగాణకు రుతుపవనాలు వస్తుంటాయి. ఈ ఏడాది వారం రోజుల ముందే వీటి ఆగమనం జరిగింది. ఈసారి సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదయ్యే సూచనలు ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఉపరితల ఆవర్తనం కారణంగా సోమవారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని చెప్పారు. మంగళవారం నుంచి 3 రోజుల పాటు రాష్ట్రంలోని దక్షిణ జిల్లాల్లో భారీ వర్షాలు రావచ్చని తెలిపారు. అలాగే దేశంలో నైరుతి రుతుప వనాలు చురుగ్గా కదులుతున్నాయి. నాలుగు రోజుల క్రితం మే 30న కేరళలోకి ప్రవేశించిన రుతుపవనాలు ఆదివారం కర్ణాటక విరీదుగా ఏపీలోని రాయలసీమలోకి ప్రవేశించాయి. సోమవారం తెలంగాణను తాకాయి. ప్రస్తుతం తెలంగాణలో రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. ఈ సారి సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఉపరితల ఆవర్తనం కారణంగా తెలంగాణలో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ పేర్కొంది. ఇక మంగళవారం నుంచి 3 రోజుల పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలతో పాటు రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడిరచింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఆదివారం హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షం కురిసింది. సికింద్రాబాద్‌లో ఒక్కసారిగా వాతావరణం చల్లబడిరది. రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వర్షాలు కురిశాయి

# నేడు ఈ దశాబ్దపు... టెన్షన్ డే

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికలు జరిగాయని రాజీవ్‌కుమార్ అన్నారు. ఓటింగ్‌లో భారత్ వరల్డ్ రికార్డు సృష్టించిందని తెలిపారు. ఓటేసిన ప్రతి ఒక్కరికీ మేం ధన్యవాదాలు చెబుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్, మహిళా ఓటర్లకు సెల్యూట్ చేశారు. దేశవ్యాప్తంగా 64.20 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని సీఈసీ రాజీవ్‌కుమార్ తెలిపారు. జీ7 దేశాల్లోని మొత్తం ఓటర్ల కంటే ఈ సంఖ్య 1.5 రెట్లు ఎక్కువ అని పేర్కొన్నారు. ఐరోపా సమాఖ్యలోని 27 దేశాల ఓటర్ల కంటే 2.5 రెట్లు ఎక్కువ అని చెప్పారు. ఈ ఎన్నికల్లో మహిళా ఓటర్లు పోటెత్తారని తెలిపారు. 31.2 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని చెప్పారు. ఈ ఎన్నికలను 68,763 బృందాలు పర్యవేక్షించాయని, ఎన్నికల ఏర్పాట్ల కోసం 4 లక్షల వాహనాలను ఉపయోగించామని తెలిపారు. 27 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో రీపోలింగ్ అవసరం రాలేదని చెప్పారు. గత ఎన్నికల్లో 540 చోట్ల రీపోలింగ్ నిర్వహించగా ఈసారి ఆ సంఖ్య 39కి తగ్గిందన్నారు. అందులో కేవలం రెండు రాష్ట్రాల్లోనే 25 చోట్ల పోలింగ్ జరిగిందని తెలిపారు.

గత నాలుగు దశాబ్దాలతో పోలిస్తే జమ్మూకశ్మీర్‌లో అత్యధిక ఓటింగ్ శాతం నమోద్కైందని సీఈసీ తెలిపారు. అక్కడ 58.58 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. ఇక ఎన్నికల్లో నగదు ప్రవాహాన్ని విజయవంతంగా అడ్డుకున్నామని వెల్లడిరచారు. రూ.10వేల కోట్ల నగదు, కానుకలు, డ్రగ్స్, మద్యాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు స్వాధీనం చేసుకున్నాయని పేర్కొన్నారు. తాజా ఎన్నికల్లో మొత్తం 64.2 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. జీ7 దేశాల్లోని మొత్తం ఓటర్ల కంటే ఈ సంఖ్య 1.5 రెట్లు ఎక్కువ. ఐరోపా సమాఖ్యలోని 27 దేశాల ఓటర్ల కంటే 2.5 రెట్లు ఎక్కువ కావడం విశేషం.

ఈ ఎన్నికల్లో మహిళా ఓటర్లు పోటెత్తారు. 31.2 కోట్ల మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. ఈ నేపథ్యంలో మహిళా ఓటర్లకు స్టాండిరగ్ ఒవేషన్ ఇచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్నికల పక్రియ ఇదే. 1.5కోట్ల మంది పోలింగ్, సెక్యూరిటీ సిబ్బంది విధులు నిర్వర్తించారు. 68,763 బృందాలు ఈ ఎన్నికలను పర్యవేక్షించాయి. 135 ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తెచ్చాం. ఎన్నికల ఏర్పాట్ల కోసం 4లక్షల వాహనాలను ఉపయోగించాం. 27 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో రీపోలింగ్ అవసరం రాలేదు. గత ఎన్నికల్లో 540 చోట్ల రీపోలింగ్ నిర్వహించగా ఈసారి ఆ సంఖ్య 39కు తగ్గింది. ఇందులో కేవలం రెండు రాష్ట్రాల్లోనే 25 చోట్ల రీపోలింగ్ జరిగింది. గత నాలుగు దశాబ్దాలతో పోలిస్తే జమ్మూకశ్మీర్‌లో అత్యధిక ఓటింగ్ శాతం నమోద్కైంది. మొత్తం అక్కడ 58.58శాతం ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కశ్మీర్ లోయలో 51.05శాతం పోలింగ్ నమోద్కైంది. ఎన్నికల్లో నగదు ప్రవాహాన్ని విజయవంతంగా అడ్డుకున్నాం. రూ.10వేల కోట్ల విలువైన నగదు, కానుకలు, డ్రగ్స్, మద్యాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు స్వాధీనం చేసుకున్నాయి. 2019లో ఈ సంఖ్య రూ.3,500 కోట్లుగా ఉంది. ఈ ఎన్నికల సమయంలో సీ%-%విజిల్ యాప్‌లో 4.56 లక్షల ఫిర్యాదులు వచ్చాయి. వీటిల్లో 99.9శాతం ఫిర్యాదులను పరిష్కరించాం. ఇందులో 87.5శాతం వాటికి 100 నిమిషాల్లోపే పరిష్కారం చూపాం. డీప్‌ఫేక్ వీడియోలను నిలువరించాం. ఇక, జూన్ 4న జరిగే ఓట్ల లెక్కింపుపై ఈసీ స్పందించారు. కౌంటింగ్ పక్రియ చాలా పటిష్ఠంగా జరగనున్నట్లు తెలిపారు.

# వాటర్ ట్యాంక్‌లో మృత దేహం

(మొదటిపేజీ తరువాయి)

అనే విషయం తెలియాల్సి ఉంది. కాగా, ఇదే నీళ్లను గత పది రోజులుగా మున్సిపాలిటీ ప్రజలు తాగుతున్నారు. కలుషిత నీటిని 10 రోజుల నుంచి వాడామని తెలియడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా, కొద్ది రోజుల క్రితం నాగార్జున సాగర్‌లో ఎండల తాకిడితో దాహం తీర్చుకోవడానికి ఒకదాని వెంట ఒకటి మినీ ట్యాంకులోకి దిగిన కోతులు అందులోనే ప్రాణాలొదిలిన వైనం బయటపడిన విషయం తెలిసిందే. ఇదిలావుంటే నల్గొండ మున్సిపాలిటీలోని పాతబస్తీ హిందూపూర్ వాటర్ ట్యాంకర్‌లో మృతదేహం లభించడంపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై



ట్విట్టర్ (ఎక్స్) వేదికగా నిప్పులు చెరిగారు. ఇది ప్రజా పాలన కాదు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే పాలన అని విమర్శించారు.

కోతల్లేని కరెంట్ ఇవ్వలేరు. కోతకొచ్చిన పంటకు సాగునీళ్లు ఇవ్వలేరు. కోతులు పడి చనిపోయినా వాటర్ ట్యాంకులను పట్టించుకోరని కేటీఆర్ అన్నారు. చివరికి నల్గొండలోని నీటిట్యాంకులో పదిరోజులుగా శవం ఉన్నా నిద్రలేవరని మండిపడ్డారు. సాగర్ ఘటన స్మృతిపథం నుంచి చెరిగి పోకముందే కాంగ్రెస్ సర్కారులో మళ్లీ అదే నిర్లక్ష్యం అదే నిర్లిప్తత కనిపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సురక్షిత మంచినీళ్లు కూడా ఇవ్వలేని సర్కారిది ప్రజారోగ్యాన్ని పూర్తిగా గాలి కొదిలేసిన గలీజు పాలన ఇది అని ఎద్దేవా చేశారు.

మిషన్ భగీరథ పథకంతో దశాబ్దాల తాగునీటి తండ్లాటను తీరిస్తే కనీసం నీటిట్యాంకుల నిర్వహణ కూడా చేతకాని అసమర్థ ప్రభుత్వమిది అని విమర్శించారు. జలమే జగతికి మూలం అని గుర్తుంచుకోండి అని తెలిపారు. ఈ సర్కారు తీరు మారకపోతే, జనమే కాంగ్రెస్ ను తరిమికొట్టడం ఖాయమని స్పష్టం చేశారు.

# లిక్కర్ కేసులో 1100 కోట్ల వ్యాపారం

(మొదటిపేజీ తరువాయి)

ఉంచింది. లిక్కర్ కేసులో కవితపై ఈడీ పలు అభియోగాలు మోపింది. ఈ కేసులో రూ.1100 కోట్ల వ్యాపారం జరిగిందని చార్జ్‌షీట్‌లో ఈడీ పేర్కొంది. రూ.192 కోట్ల లాభాలను ఇండో స్పిరిట్స్ పొందిందని తెలిపింది. రూ. 100 కోట్ల ముడుపులు ఆమ్ ఆద్మీ పార్టీకి ఇచ్చినట్లు చెప్పింది. కవిత డిజిటల్ ఆధారాలు ధ్వంసం చేసిందని ఈడీ పేర్కొంది. అయితే శరత్ చంద్రారెడ్డి , అమిత్ అరోరా, అరుణ్ పిళ్ళై, మనీష్ సిసోడియా, మాగుంట రాఘువరెడ్డి , మాగుంట కంపెనీ అగ్రో ఫోమ్స్‌లను చార్జ్‌షీట్‌లో చేర్చింది. మొదటగా సీబీఐ కేసులో కవిత జ్యుడీషియల్ రిమాండ్ పొడిగించాలంటూ దాఖల్కెన పిటిషన్‌పై సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు రౌస్ అవెన్యూ కోర్టులో విచారణ జరిగింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మధ్యాహ్నం అధికారులు కవితను కోర్టులో ప్రవేశపెట్టారు. కాగా కోర్టులోకి వస్తున్న సందర్భంలో ఎమ్మెల్సీ కవిత 'జై తెలంగాణా, జై భారత్' అంటూ నినాదాలు చేశారు. కవిత కస్టడీని ఢల్లీ రౌస్ అవెన్యూ కోర్టు జూలై 3 వరకు పొడిగించిన సంగతి తెలిసిందే.

అయితే కవితతో పాటు మరో నలుగురిపై ఈడీ దాఖలు చేసిన ఏడో చార్జ్ షీట్ ను పరిగణలోకి తీసుకున్న కోర్టు ఆమె కస్టడీని జులై 3 వరకు పొడిగించింది. అయితే చార్జ్ షీట్ లో ఈడీ సంచలన విషయాలు బయటపెట్టింది. లిక్కర్ స్కాంలో రూ. 1100 కోట్ల నేరం జరిగిందని చార్జ్ షీట్ లో పేర్కొంది ఈడీ. ఇందులో 192 కోట్ల లాభాలను ఇండో స్పిరిట్స్ పొందిందని తెలిపింది. 100 కోట్ల ముడుపులు ఆమ్ ఆద్మీ పార్టీకి ఇచ్చారని పేర్కొంది. కవిత డిజిటల్ ఆధారాలు ధ్వంసం చేసిందని, 292 కోట్ల నేరంలో ఆమె పాత్ర ఉందని చార్జ్ షీట్ లో ఈడీ పేర్కొంది. ఢల్లీ లిక్కర్ పాలసీ రూపకల్పనకు ముందు వెనక పలుసార్లు విజయ్ నాయర్ తో ఎమ్మెల్సీ కవిత సమావేశం అయ్యారని ఈడీ తెలిపింది. సౌత్ గ్రూపు నుంచి వచ్చిన 100 కోట్ల రూపాయల ముడుపులను గోవా ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఖర్చు చేసింది. ఇండో స్పిరిట్స్ కంపెనీలో సౌత్ గ్రూప్ 65శాతం వాటా. కవిత పాత్రపై ఇప్పటికే అరెస్టు అయిన నిందితుల వాంగ్మూలాలను తీసుకున్నాం. ఢల్లీ లిక్కర్ వ్యాపారానికి సంబంధించి ముఖ్యమంత్రి కేజ్రీవాల్ మనీశ్ సిసోడియాలతో కవిత పలుసార్లు మాట్లాడిరది. లిక్కర్ వ్యాపారంలో విజయ్ నాయర్ సౌత్ గ్రూప్‌కు కోఆర్డినేటర్ గా వ్యవహరించాడు. ఢల్లీ లిక్కర్ కేసులో కవిత ఆధారాలను ధ్వంసం చేసింది. విచారణ సందర్భంగా కవిత తప్పుడు సమాచారం ఇచ్చారు. 9 ఫోన్ లను ఈడీకి కవిత ఇచ్చారు. ఈ క్రమంలో పొలిటికల్ షో చేశారని చార్జ్ షీట్ లో తెలిపింది ఈడీ. పీఎంఎల్ఏ సెక్షన్ 44, 45 కింద సప్లమెంటరీ ఛార్జ్ షీట్ ను దాఖలు చేసింది ఈడీ. పీఎంఎల్ఏ సెక్షన్ 17 ప్రకారం తెలంగాణ, ఢల్లీ, ఏపీ, మహారాష్ట్ర, పంజాబ్,హర్యానా, తమిళనాడు , ఇతర ప్రాంతాల్లో 24 స్థానాల్లో సోదాలు నిర్వహించాం. ఇప్పటి వరకు లిక్కర్ స్కాంలో 18 మందిని అరెస్ట్ చేశాం. మొత్తం 49 మందిని విచారించామని ఈడీ పేర్కొంది. మరోవైపు ఇదే కేసులో నిందితులుగా ఉన్న దామోదర్ శర్మ, ప్రిన్స్ కుమార్, అరవింద్ సింగ్‌లను కూడా అధికారులు కోర్టు ముందు హాజరుపరిచారు. దీంతో పాస్ పోర్టు సరెండర్ చేయాలంటూ నిందితులను కోర్టు ఆదేశించింది. లిక్కర్ కేసులో అరెస్ట్ అయిన చరణ్ ప్రీత్ కేసు విచారణను జులై 3వ తేదీకి రౌస్ అవెన్యూ కోర్టు వాయిదా వేసింది.

# ఏపీలో భారీ బందోబస్తు

(మొదటిపేజీ తరువాయి)

కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో కౌటింగ్ వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పక్కా చర్యలు చేపట్టారు. భారీగా బలగాలను మొహరించారు. ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేక స్ట్రైకింగ్ ఫోర్స్‌లు ఏర్పాటు చేశారు. కౌంటింగ్ కేంద్రాల దగ్గర 144 సెక్షన్, పోలీస్ యాక్ట్ అమలు చేస్తున్నారు. అంతేకాకుండా సీఎం జగన్, చంద్రబాబు నివాసాలు, పార్టీల ఆఫీసుల దగ్గర భద్రత పెంచారు. ఏపీ వ్యాప్తంగా కొనసాగుతున్న కార్డన్ సెర్చ్ నిర్వహించి రౌడీషీటర్ల బైండోవర్, పలువురిపై నగర బహిష్కరణ వేటు వేశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో నిఘా, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. కౌంటింగ్ తర్వాత కూడా 20 కంపెనీల బలగాలతో భద్రతను ఏర్పాటు చేశారు. పోలింగ్ రోజున జరిగిన అల్లర్లు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఏపీలో కౌంటింగ్‌కు దాదాపు 90 వేల మందిని మోహరించింది ఈసీ. సుమారు



60వేల మంది సివిల్ పోలీసులను, 8వేల మంది సాయుధ బలగాలను మరో 20వేల మంది సిబ్బందిని రంగం లోకి దించింది. 45వేల 960మంది ఏపీ స్టేట్ పోలీసులకు తోడుగా 3500మంది కర్నాటక పోలీసులు, 4500 మంది తమిళనాడు పోలీసులు బందోబస్తులో ఉండనున్నారు. అలాగే, 1622మంది హెూంగార్డులు, 3366మంది ఇతర పోలీస్ సిబ్బంది కౌంటింగ్ సెక్యూరిటీ విధుల్లో ఉంటారు. వీళ్లకు తోడుగా మరో 18,609మందిని మోహరించింది ఈసీ. ఇందులో 3010మంది ఎన్‌సీసీ, 13వేల739మంది ఎన్‌ఎస్‌ఎస్ సిబ్బంది, 1614మంది ఎక్స్ సర్వీస్‌మెన్, 246మంది రిటైర్డ్ పోలీస్ సిబ్బంది విధుల్లో ఉంటారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 ప్రాంతాల్లో 375 కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు చేశారు. మంగళవారం ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్‌తో కౌంటింగ్ ప్రారంభం కానుంది. ఉదయం 8:30కి ఈవీఎమ్స్ కౌంటింగ్ ప్రారంభంకానుంది. అసెంబ్లీ, పార్లమెంట్ ఓట్ల కౌంటింగ్‌కు 350 హాల్స్ ఏర్పాటు చేశారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపునకు 75 హాల్స్ ఏర్పాటు చేశారు. అభ్యర్థుల సమక్షంలో ఇవాళ ఎన్నికల అధికారులు స్ట్రాంగ్ రూమ్స్‌ను తెరవనున్నారు. అనంతరం పోస్టల్ బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రాలకు తరలించనున్నారు. కౌంటింగ్ కేంద్రాల దగ్గర మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. రేపు రాష్ట్రవ్యాప్తంగా 144 సెక్షన్ అమలు

చేయడంతోపాటు మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లు బంద్ చేయనున్నారు. అయితే కొన్ని జిల్లాల్లో బుధవారం వరకు మద్యం దుకాణాలు మూసివేయనున్నారు. ఫలితాల ప్రకటన తర్వాత ఊరేగింపులు, ర్యాలీలకు ఈసీ అనుమతి నిరాకరించింది.

## ఇసి నిర్ణయాలపై... జోక్యం చేసుకోలేమన్న సుప్రీం

(మొదటిపేజీ తరువాయి)

న్యాయస్థానం.. ఆ పార్టీ పిటిషన్‌ను తోసిపుచ్చింది. పోస్టల్ బ్యాలెట్ల ఓటరు డిక్లరేషన్‌కు సంబంధించిన 'ఫాం-13ఏ' పై అటెస్టింగ్ అధికారి సంతకం ఉంటే చాలు, ఆయన పేరు, హెూదా, అధికారిక ముద్ర (సీలు) లేక పోయినా ఆ ఓట్లు చెల్లుబాటవుతాయంటూ కేంద్ర ఎన్నికల సంఘం మే 30న జారీచేసిన ఉత్తర్వులపై వైకాపా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ కేసులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఆ పార్టీ ఆదివారం సుప్రీంకోర్టులో ఎస్‌ఎల్‌పీ దాఖలు చేసింది. ఎన్నికల సంఘం ఇచ్చిన ఉత్తర్వులను కొట్టేయాలని కోరుతూ ఆ పార్టీ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై విచారించిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అధికార పార్టీ వాదనలను తిరస్కరిస్తూ జూన్ 1న తీర్పు చెప్పింది. ఎన్నికల పక్రియ ప్రారంభమైన తర్వాత అందులో జోక్యం చేసుకోవడానికి వీల్లేదని, పిటిషనర్‌కు ఏద్కెనా అభ్యంతరం ఉంటే ఎన్నికల పిటిషన్ దాఖలు చేసుకోవచ్చని స్వేచ్ఛనిస్తూ జస్టిస్ మండవ కిరణ్మయి, జస్టిస్ న్యాపతి విజయ్‌లతో కూడిన హైకోర్టు ధర్మాసనం తీర్పునిచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ వైకాపా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. పోస్టల్ బ్యాలెట్ల వ్యవహారంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. ఇదే అంశంపై విశాఖ తూర్పు తెదేపా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు సుప్రీంకోర్టులో కేవియట్ దాఖలు చేశారు. ఈ కేసులో ఏద్కెనా ఉత్తర్వులు జారీచేసే ముందు కోర్టు తన వాదనలు కూడా వినాలని కోరుతూ ఆయన ఈ పిటిషన్ చేశారు.

## సోషల్ మీడియాపై నిరంతరం నిఘా

**అమరావతి జూన్ 3(నిఘా న్యూస్):** సోషల్ విరీడియా వేదికగా బెదిరింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా హెచ్చరించారు. సోషల్ విరీడియా పోస్టులపై పోలీస్ శాఖ నిరంతర నిఘా ఉంటుందనే విషయాన్ని గుర్తించుకోవాలని డీజీపీ స్పష్టం చేశారు. కౌంటింగ్ తర్వాత విరీ అంతు చూస్తామంటూ కొంతమంది వ్యక్తులు సోషల్ విరీడియా వేదికగా ప్రత్యర్థి శిబిరాలకు సవాలు విసురుతూ సమాజంలో అశాంతి సృష్టిస్తున్నారన్నారు. మరి కొందరు వ్యక్తిగత దూషణలకు పాల్పడుతూ ఉద్రిక్తలు సృష్టిస్తున్నారని, అలాంటి వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని హరీష్ కుమార్ గెప్తా హెచ్చరించారు. వారిపై ఐటీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని డీజీపీ హెచ్చరించారు. రౌడీ షీట్లు ఓపెన్ చేయటం, పీడీ యాక్ట్ ప్రయోగించడం వంటి కఠిన చర్యలు ఉంటాయని డీజీపీ హెచ్చరించారు. ఉద్రిక్తత సృష్టించే పోస్టులు ఎవరి ప్రోద్బలంతో పెడుతున్నారో కూడా విచారణ చేస్తామని ఏపీ డీజీపీ తెలిపారు. వారిని కూడా ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఆ పోస్టులను, ఫోటోలను, వీడియోలను వాట్సాప్ స్టేటస్‌గా పెట్టుకోవడం లేదా షేర్ చేయడం కూడా నిషిద్ధమన్నారు. గ్రూప్ అడ్మిన్‌లు కూడా అటువంటి వాటిని ప్రోత్సహించ కూడదన్నారు. ఈ మేరకు మంగళగిరిలోని డిజిపి కార్యాలయంలో ఆయన పత్రికా ప్రకటనను విడుదల చేశారు. అట్టి వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిజిపి హరీష్ కుమార్ గుప్తా పేర్కొన్నారు. అట్టి పోస్టులు ఎవరి ప్రోద్భలంతో పెడుతున్నారో కూడా విచారణ చేస్తామనీ, అట్టివారిని కూడా ఉపేక్షించబోమని హెచ్చరించారు. పోస్టులపై పోలీస్ శాఖ నిరంతర నిఘా ఉంటుందనే విషయాన్ని గుర్తించుకోవాలని హితవు పలికారు.

## తెలంగాణలో... ఓట్ల లెక్కింపు భారీ ఏర్పాట్లు



(మొదటిపేజీ తరువాయి)

చేశారు. తెలంగాణలో 49 మంది అజర్వర్ల, 2440 మైక్రో అబ్జర్వర్లను ఎన్నికల సంఘం నియమించింది. వీళ్లకు సహాయం చేసేందుకు పదివేల మంది సిబ్బందిని ఈసీ నియమించింది. వీళ్లతోపాటు మరి కొందరిని అదనంగా నియమించారు. అవసరమైనప్పుడు వారి సేవలను కూడా వినియోగించుకుంటారు. తెలంగాణలో ఎక్కువ రౌండ్లు చొప్పదండి, దేవరకొండ యాకూత్పుర లో ఉన్నాయి. అక్కడ 24 రౌండ్లలో కౌంటింగ్ జరగనుంది. అతి తక్కువ ఆర్మూర్, అశ్వరావుపేట, భద్రాచలంలో ఉన్నాయి. ఈ కేంద్రాల్లో కేవలం 13 రౌండ్లలోనే కౌంటిగ్ పూర్తికానుంది. ఈసారి తెలంగాణలో దాదాపు మూడు లక్షల వరకు పోస్టల్ బ్యాలెట్లు వచ్చాయి. చేవెళ్ల, మల్కాజ్‌గురిలో వీటిని లెక్కిస్తారు. ద్రత విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకుంది ఎన్నికల సంఘం. ప్రతి కేంద్రంలో సీసీకెమెరాలతో నిఘా పెట్టింది. స్ట్రాంగ్ రూమ్ నుంచి కౌంటింగ్ సెంటర్ వరకు ఈవీఎంలు తరలించేటప్పుడు కూడా సీసీటీవీ మానిటరింగ్ ఉంటుందని. దీంతోపాటు 12 బృందాల కేంద్ర బలగాలతో సెక్యూరిటీ ఏర్పాటు చేసింది.

# గడ్కరి హామీలు బుట్ట దాఖిలు

### దేశవ్యాప్తంగా భారీగా పెరిగిన టోల్ చార్జీలు





**న్యూఢిల్లీ జూన్ 3(నిఘా న్యూస్):** వాహనదారులకు అలర్ట్.. టోల్ ఛార్జీలు భారీగా పెరిగాయి. దేశవ్యాప్తంగా టోల్ ఛార్జీలు సగటున ఐదు శాతం పెరిగాయి. పెరిగిన ధరలు ఆదివారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చాయి. అయితే పెరిగిన టోల్ రేట్లు మార్చి 31, 2025 వరకు అమల్లో ఉంటాయి. టోల్ ఛార్జీలు లేకుండా చేస్తామన్న కేంద్రమంత్రినితొఇని గడ్కరీ హావిరీలు అమలు కావడం లేదు. రహదారులను విస్తరిస్తున్నందున భారం తప్పడం లేదన్నారు. కార్లు, జీపులు, వ్యాన్‌లకు ఒకవైపు ప్రయాణానికి టోల్ ఛార్జీ రూ.5 పెరగగా బస్సులు, ట్రక్కులు ఒక వైపు ప్రయాణానికి 25 రూపాయలు, రెండు వైపులా ప్రయాణానికి 35 రూపాయలు పెరిగాయి. భారీ సరకు రవాణా వాహనాలకు ఒక వైపు ప్రయాణానికి రూ. 35, రెండు వైపులా కలిసి రూ.50 వరకు టోల్ ఛార్జీలు పెంచారు. 24 గంటల్లోపు తిరుగు ప్రయాణం చేస్తే అన్ని వాహనాలకు 25 శాతం రాయితీ లభిస్తుంది. స్థానికుల నెలవారీ పాస్‌పైనా రూ.10 పెంచడంతో.. నెలవారీ పాస్ రేట్ రూ.330 నుంచి 340కి పెరిగింది. వాహనదారులకు ధరలపై ఆందోళన లేకుండా టోల్ ప్లాజాల వద్ద బోర్డులను ఏర్పాటు చేసినట్టు నిర్వహణ సంస్థ తెలిపింది. ఔటర్ రింగ్ రోడ్డు టోల్ ఛార్జీలు సైతం పెరిగాయి. ఆర్థిక సంవత్సరం

2024 -25 కి సంబంధించి టోల్ చార్జీలను సగటున ఐదు శాతం పెంచుతున్నట్లు ఐఆర్‌బీ ఇన్ఫ్రా సంస్థ ప్రకటించింది. హెచ్‌ఎండిఏ పరిధిలో ఉన్నటువంటి హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ నిర్వహణలో ఉండే ఓఆర్‌ఆర్ ను ఐఆర్బి సమస్త గత ఏడాది 30 ఏళ్ల వరకు లీజుకు తీసుకున్న విషయం తెలిసిందే. అయితే నిబంధన ప్రకారం ఐదు శాతం వరకు టోల్ చార్జీలను పెంచుకునేటటువంటి వెలుసు బాటు ఉంది. ఇందులో భాగంగానే కొత్త ఛార్జీలు సోమవారం నుంచి అమల్లోకి వచ్చాయి. వివిధ రకాల వాహనాలను 6 క్యాటగిరీలోగా విభజించి చార్జీలను నిర్ణయించారు. కొత్తచార్జీలపై అవగాహన కోసం టోల్ ప్లాజా వద్ద బోర్డులను సైతం ఏర్పాటు చేశారు. కాగా.. ఏటా టోల్ చార్జీలను ఏప్రిల్ ఒకటిన పెంచుతారు. కానీ ఈసారి లోక్‌సభ ఎన్నికల కారణంగా ఛార్జీల పెంపును వాయిదా వేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో జూన్ 1తో చివరి దశ పోలింగ్ ముగియడంతో టోల్ ధరల పెంపునకు ఈసి అనుమతి ఇచ్చింది. కేటగిరీలుగా టోల్ చార్జీలను విభజించారు. ప్రతి కిలోవిరీటర్ కి వాహనాన్ని బట్టి ఛార్జీలను పెంచారు. కారు, జీపు లాంటి వెహికల్స్ కు 2.34 రూపాయలు.. కాగా మినీ బస్సుకు 3.77 ఇక బస్సు రెండు ఆక్సిల్ ఉన్న ట్రక్కుకు 6.69, మూడు ఆక్సిల్ ఉన్నటువంటి వాహనాలకు 8.63 రూపాయలు.. ఇక భారీ నిర్మాణ యంత్రాలు ఎర్త్ మూవింగ్ ఎక్విప్మెంట్ నాలుగు ఐదు ఆరు ఆక్సిల్ ఉన్నటువంటి ట్రక్కులకు 12.40, భారీ వాహనాలు 7 అంతకంటే ఎక్కువ యాక్సిస్ ఉన్న వాహనాలకు 15.09 టోల్ ఛార్జీలను విధించారు. ఇక రాష్ట్రంలో ఎక్కువగా రాకపోకలు సాగే హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై పంతంగి, కొర్లపహాడ్, చిల్లకల్లు దగ్గర టోల్ ప్లాజాలు ఉన్నాయి. కార్లు, జీపులు, వ్యాన్‌లకు ఒకవైపు ప్రయాణానికి టోల్ ఛార్జీ రూ.5 పెరగగా ఇరువైపులా కలిపి రూ.10, బస్సులు, ట్రక్కులు ఒక వైపు ప్రయాణానికి 25 రూపాయలు, రెండు వైపులా ప్రయాణానికి 35 రూపాయలు, భారీ సరకు రవాణా వాహనాలకు ఒక వైపు ప్రయాణానికి రూ. 35, రెండు వైపులా కలిసి రూ.50 వరకు టోల్ ఛార్జీలు పెంచారు. 24 గంటల్లోపు తిరుగు ప్రయాణం చేస్తే అన్ని రకాల వాహనాలకు 25 శాతం రాయితీ లభిస్తుంది. ఇక స్థానికుల నెలవారీ పాస్ రూ.330 నుంచి 340కి పెరిగింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై దాదాపు 855 వరకు టోల్ ప్లాజాలు ఉన్నాయి. రహదారుల మరమ్మతులు, నిర్వహణ కోసం ఏటా టోల్ ఛార్జీలను పెంచుతూ వస్తుంది.

## ఉద్యమకారులను సన్మానించిన ఎమ్మెల్యే




**పహాడీషరీఫ్, జూన్ 3 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా మహేశ్వరం నియోజవర్గం ఉద్యమకారులైన ఫిరోజ్, బర్కత్ అలీ తదితరులను మాజీ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి శాలువా మెమొంటోతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధించడంలో ఉద్యమకారుల పాత్ర కీలకమైనది అన్నారు. ఎంతో మంది ఉద్యమకారులు తెలంగాణ రాష్ట్ర కళ సాకారం కోసం కష్ట నష్టాలకు ఓర్చి పోరాటంలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారు అన్నారు. ఉద్యమ కారుల సేవలు మరువ లేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఇన్చార్జి, మాజీ సైనికుడు వాసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## రహదారిపై వడ్లకుప్ప... ప్రమాదంలో వ్యక్తి మృతి



**మనోహరాబాద్, జూన్ 3 (నిఘా న్యూస్):** వడ్ల కుప్పను ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలయ్యి చికిత్స పొందుతూ ఆదివారం గాంధీ హాస్పిటల్ లో మృతి చెందాడు. గత నెల 27 వ తారీఖున మనోహరబాద్ గ్రామానికి చెందిన యాదగిరి గజ్వేల్ వెళుతుండగా రంగాయిపల్లి గ్రామ శివారులోని అగ్రహారం వైపుకు వెళ్ళు రోడ్ మధ్యలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా రంగాయిపల్లి గ్రామానికి చెందిన పాల అశోక్ నిర్లక్ష్యంగా వడ్లకుప్పను రోడ్డుపై పోయడంతో రాత్రి 8 గంటలకు గజ్వేల్ వెళ్తున్న యాదగిరి వడ్ల కుప్పను ఢీకొని తీవ్ర గాయాలు కాగా చికిత్స పొందుతూ మరణించాడు. ఈవిషయంపై మనోహరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

## మున్నాళ్ల ముచ్చటగా రహదారి మరమ్మతులు



**మేడ్చల్, జూన్ 3 (నిఘా న్యూస్):** మేడ్చల్ డిపో నుండి కిష్టాపూర్ వెళ్లే రహదారి ఎంత గుంతల మయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేగాకుండా రహదారిని ఆనుకొని ఓపెన్ డ్రైనేజీ నీళ్లు అంత రోడ్డుపైకి వచ్చి గుంతల్లో చేరడంతో ఎక్కడ ఏ గుంత ఉందో తెలియని పరిస్థితి నెలకొంది. ఇటీవల ఈ రోడ్డుకు మట్టితో తాత్కాలిక మరమ్మత్తులు చేశారు. కానీ అది మూనాల ముచ్చటగానే మిగిలిపోయింది. మీరు కూడా వేలాది వాహనాలు వస్తూ పోతూ ఉంటాయి. అలాంటి రహదారిని పట్టించుకోకుండా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వాహనదారులు మండి పడుతున్నారు. ఇకనైనా అధికారులు ఈ రోడ్డుపై దృష్టి సారించి డ్రైనేజీ నీళ్లను రోడ్డుపైకి రాకుండా అండర్ డ్రైనేజీ నిర్మించాలని రోడ్డుకు గుంతలు లేకుండా శాశ్వత పరిష్కారంగా సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## నకిలీ విత్తనాలపై ఉక్కు పాదం

### దేవరుప్పల ఎస్సై చెన్నకేశవులు



**దేవరుప్పుల, జూన్ 3 (నిఘా న్యూస్):** దేవరుప్పుల మండల కేంద్రంలోని పలు విత్తన-ఎరువుల దుకాణాలను, గ్రోమోర్ సెంటర్లను టాస్క్ పోర్స్ టీం మండల వ్యవసాయ అధికారి సీహెచ్. వెంకటేశ్వర్లు,మండల ఎస్సై చెన్నకేశవులు తనిఖీ చేశారు. డీలర్లు అందరూ విత్తన స్టాక్ రిజిస్టర్లు మెయింటెయిన్ చేస్తూ ప్రతి రోజు అప్డేట్ చేయాలని,ధరల పట్టిక రైతులకు కనిపించే విధంగా ఉంచాలని,ప్రతి రోజూ కంపెనీ వారీగా విత్తనాలు ఏమి ఉన్నాయనేది ప్రతి రోజూ స్టాక్ బోర్డు లో నమోదు చేయాలని,నకిలీ విత్తనాలు అమ్మకూడదని,ఎవరైనా అమ్మినట్లు తెలిస్తే వ్యవసాయ శాఖ అధికారులకు తెలపాలని దుకాణాల యజమానులకు సూచించారు. అలాగే స్టాక్ రిజిస్టర్, స్టాక్ బోర్డు అప్డేట్ చేయని డీలర్లకు నోటీసులు అందజేశారు.

# ఎన్నికల్లో ఇచ్చిన.. ప్రతీ మాటను నిలబెట్టుకుంటాను

### నేలకొండపల్లి పర్యటనలో మంత్రి పొంగులేటి



**నేలకొండపల్లి, జూన్ 3 (నిఘా న్యూస్):** అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి భరోసా ఇచ్చారు.నేలకొండపల్లి మండలంలో సోమవారం తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. పర్యటనలో భాగంగా కొత్తకొత్తూరు మంగాపురం తండా, రాయగూడెం, అప్పల నరసింహాపురం, కొంగర, కట్టుకాచారం బుద్దారం, చెరువుమదారం రాజారాంపేట, అజయ్ తండా భైరవునిపల్లి, తిరుమలపురం పైనంపల్లి, రామచంద్రాపురం సుర్దేపల్లి, పాత కొత్తూరు, చెన్నారం గ్రామాల్లో పర్యటించారు. ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశాల్లో మంత్రి మాట్లాడుతూ ఎన్నికల వేళ ఇచ్చిన మాట ప్రకారం న్యాయమైన కోరికలు అన్నీ నెరవేరుస్తామని స్పష్టం చేశారు. ఏడాదిలోపు పాలేరులోని అన్ని గ్రామాల్లో సీసీరోడ్లు పూర్తి చేస్తామని తెలిపారు. రూ.22.5 కోట్ల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక రోహిణి కార్తెలోనే వర్షాలు కురుస్తున్నాయని అన్నారు. అనేక కష్టాలు, నష్టాలు పడి తనను మంచి మెజారిటీతో గెలిపించారని, ప్రజలు ఇచ్చిన అవకాశంతోనే తాను ఈ స్థాయిలో ఉన్నానని వెల్లడించారు. పార్లమెంట్ ఎన్నికల్లో పాలేరు నుంచి అత్యధిక మెజారిటీ రాబోతోందని చెప్పారు. గడిచిన పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేదవారికి ఒక్క ఇళు కూడా ఇవ్వలేదని, అర్హులైన వారికి ఆసరా పెన్షన్ కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. ఓడిపోయిన విషయాన్ని మరిచి బీఆర్ఎస్ నేతలు ఇంకా అహంకార ధోరణి ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు.కల్లబొల్లి మాటలతో ఇంకా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పదేళ్ల పాటు పేదలను విస్మరించిన బీఆర్ఎస్ పార్టీ నేతలకు ఓట్లు అడిగే హక్కు లేదని మండిపడ్డారు. స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సంగీతం విద్యార్ధులకు కంటి పరీక్షలు

### విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామ సేన అధ్యక్షులు కంబాల



**రాజమండ్రి, జూన్ 3 (నిఘా న్యూస్):** విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామ సేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు సారథ్యంలో గోకవరం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న కళాభారతికి వందనం కార్యక్రమంలో భాగంగా సుమారు 300 మంది చిన్నారులకు కర్ణాటక సంగీతం,కూచిపూడి నృత్యం క్లాసులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు బాల నేత్ర బందు శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి సహకారంతో కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ వైద్య శిబిరాన్ని కంబాల శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిరణ్ కంటి ఆసుపత్రి యాజమాన్యనికి చెందిన సంకురాత్రి చంద్రశేఖర్ ఎన్నో విశిష్ట,ధార్మిక,ప్రజా సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వారి సేవలు అభినందనీయం అన్నారు. ఒక విత్తనం వేస్తే అది పెరిగి వందలాది పండ్లు ఇస్తుందని,మనం చేసే ఒక మంచి కార్యం సమాజానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. వైద్యో నారాయణ హరి అని పెద్దలు అన్నారు. వైద్య వృత్తి చాలా పవిత్రమైనదని, వైద్యాలయం గుడి లాటిందని,అందులో డాక్టర్స్ దేవుడు లాంటి వారిని అన్నారు.తొలిత విద్యార్థుల కంటి పరీక్షలు నిర్వహిస్తామని, అనంతరం ఎవరికైనా ఆపరేషన్ లు అవసరం అయితే ఉచితంగా చేయించడం జరుగుతుందని అన్నారు. పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ స్వరూప రాణి,కిరణ్ కంటి ఆసుపత్రి సిబ్బంది రామ సత్యనారాయణలను కంబాల శ్రీనివాసరావు అభినందించారు.ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప,తామర్ల రాంబాబు,ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్,వల్లూరి జగన్నాధరావు శర్మ తదితరులు పాల్గొన్నారు.

# పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడిన నారాయణ

### కామ్రేడ్ నారాయణ సంతాప సభలో వక్తలు



**పాలేరు, జూన్ 3 (నిఘా న్యూస్):** దున్నేవాడికే భూమి కావాలని పోరాడే వాడిదే ఎర్రజెండా నినాదంతో నాటి ఎమర్జెన్సీ కాలంలో దొరల పెత్తందారి విధానానికి వ్యతిరేకంగా పోరాటం నిర్వహించిన సిపిఐ,ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ బీరోలు గ్రామ సీనియర్ నాయకులు మద్దిబోయిన సత్యనారాయణ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి సంతాప కార్యక్రమం సోమవారం బీరోలు గ్రామంలో సిపిఐ, ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సీనియర్ నాయకులు పేరం దశరథ అధ్యక్షతన పార్టీ రాష్ట్ర నాయకులు అరుణోదయ నాగన్న మాట్లాడుతూ దోపిడీ పీడన అణచివేత ధోరణికి వ్యతిరేకంగా పెత్తందారులకు వ్యతిరేకంగా పనిచేసిన సత్యనారాయణ, ఈ ప్రాంతంలో సారా ఉద్యమానికి వ్యతిరేకంగా పనిచేశాడని,గ్రామంలో దొర జైసింహారెడ్డికి వ్యతిరేకంగా పనిచేసిన దానిలో ప్రధాన పాత్ర పోషించి నటువంటి నారాయణ ఆ ఉద్యమంలో అనేక వందలమంది పేదలు తన నివాస ఉండటానికి గుడిసెలు ఏర్పాటు చేసుకునే దాంట్లో ప్రధాన పాత్ర పోషించినాడు అని వారు అన్నారు.ఈ ప్రాంతం మొత్తం దొరలు, పెత్తందారులకి వారి ఆగడాలకు వ్యతిరేకంగా పని చేసినటువంటి ఏకైక పార్టీ ఎర్రజెండా పార్టీ అని అది న్యూడెమోక్రసీ పార్టీ అని వారు అన్నారు. అటువంటి పార్టీలో కామ్రేడ్ నారాయణ చివరి వరకు కొనసాగటం చాలా క్రియాశీలకంగా పనిచేయటం కనీసం గూడు నీడ ఉండటానికి స్థావరం లేకపోయినా, నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు పార్టీ జెండాను మోస్తూ చివరి వరకు పని చేశాడని అనేక మందికి నివాసం కోసం గుడిసెలు ఏర్పాటు చేసి తను ఉండటానికి మాత్రం నాలుగు రేకుల ఇళ్ళు కూడా లేకపోవడం అదర్శం అని ఆదర్శంగా నిలబడేటువంటి వ్యక్తి కామ్రేడ్ నారాయణ అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ పార్టీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ ప్రగతిశీల మహిళా సంఘం, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు లక్ష్మక్క అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పోల్పొంగు నాగయ్య, జిల్లా నాయకులు శీలం సుదర్శన్ గొర్రెపాటి వీరస్వామి శ్రీనివాసరెడ్డి బ్రహ్మచారి పట్టాభి నగేష్ బిక్షం పేరా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### సిపిఐ కార్యకర్తలను..

# ఉద్యమ కారులుగా గుర్తించక పోవడం దురదృష్టకరం

### సిపిఐ పట్టణ కార్యదర్శి జే.రమేష్ డిమాండ్




**వనపర్తి, జూన్ 3 (నిఘా న్యూస్):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న నిజమైన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి జే.రమేష్, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం సిపిఐ పార్టీ పిలుపుని అందుకొని అనుబంధ ప్రజా సంఘాల నాయకులు ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడారన్నారు. ఆ క్రమంలో లాఠీ దెబ్బలు, అరెస్టులు, కోర్టును చూడవలసి వచ్చిందన్నారు. ఆదివారం హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలకు కొందరిని తెలంగాణ ఉద్యమకారులుగా గుర్తించి పంపడం జరిగిందన్నారు. తెలంగాణ కోసం లాఠీ దెబ్బలు తిని పోలీస్ స్టేషన్లలో మగ్గిన సిపిఐకి చెందిన వారెవరిని ఉద్యమకారులుగా గుర్తించక పోవడం శోచనీయమన్నారు. సిపిఐ మాత్రమే గాక ఇతర పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు కూడా కొందరు ఉద్యమంలో పాల్గొన్నారని వారిని కూడా గుర్తించాలన్నారు. ఉద్యమకారులను గుర్తించేందుకు జిల్లా కలెక్టర్ చైర్మన్ గా తెలంగాణ కోసం పోరాడిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కమిటీలు ఏర్పాటు చేసి నిజమైన ఉద్యమకారులను గుర్తించి గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చిన్న వెంకటేష్, స్వామి రామకృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతుల గెలుపు కోసం ఇటలీ చర్చిలో ప్రార్థనలు



**గోకవరం, జూన్ 3 (నిఘా న్యూస్):** జగ్గంపేట కూటమి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ భారీ మెజారిటీతో విజయం సాధించాలని ఆయన అభిమానులు భారతదేశంలో అనేక దేవాలయాల్లో పూజలు, ప్రార్థనలు నిర్వహించడం మనం చూసాం. అదేవిధంగా నెహ్రూ వీరాభిమాని ఇంకొక అడుగు ముందుకేసి అంతర్జాతీయ స్థాయిలో ఇటలీ దేశంలో ఎంతో ప్రసిద్ధిగావించిన చర్చిలో నెహ్రూ కోసం ప్రార్థనలు జరిపించారు. వివరాల్లోకి వెళితే, నెహ్రూ శిష్యుడు,టీడీపీ నేత తంటికొండ గ్రామానికి చెందినటువంటి దాసరి సీతారామకృష్ణ మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో భాగంగా నెహ్రూ విజయానికి రాత్రింబవళ్లు అహర్నిశలు కష్టపడి నెహ్రూ విజయానికి పనిచేశారు. ఎలక్షన్ అయిన తర్వాత ఇటీవల కాలంలో యూరప్ ఖండానికి విహారయాత్రకు బయలుదేరారు. విహార యాత్రకు వెళ్లి ఇరవై రోజులలో ఏడు దేశాలు విదేశీ పర్యటన కొనసాగించారు. పర్యటనలో భాగంగా జర్మనీ, ఫ్రాన్స్, నెదర్లాండ్స్, బెల్జియం, స్విట్జర్లాండ్,ఇటలీ, లక్సెంబర్గ్ దేశాలు పర్యటించారు. ఇందులో భాగంగా అద్భుతమైన నగరములు పారిస్, ఆంస్టర్డమ్, బ్రస్సెల్స్, పీసా, వెనిస్, ఫ్లోరెన్స్, కోమో, జెనీవా, మిలాన్, డస్సెల్డర్ఫ్, గైతూరన్,ఇంటర్లకెన్, గ్రైండర్వర్ద్ తదితర పట్టణాలు పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ చర్చ్ లన్నిటిలోనూ నెహ్రూ విజయానికి ప్రార్థనలు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు.

## రాజన్న దర్శనానికి నాలుగు గంటల సమయం

### సెలవులు ముగుస్తుండడంతో భారీ సంఖ్యలో భక్తుల రాక



**వేములవాడ, జూన్ 3 (నిఘా న్యూస్):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి సోమవారం భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చారు. భక్తులు ఉదయం నుండే తలనీలాలు సమర్పించి, ధర్మ గుండంలో పుణ్య స్నానాలు ఆచరించి, కోడె మొక్కు చెల్లించి గంటల కొద్ది క్యూ లైన్ లో నిల్చుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. విద్యార్థులకు సెలవులు ముగుస్తుండడంతో భక్తులు రద్దీ అనూహ్యంగా పెరిగింది. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ధర్మదర్శనం, వంద రూపాయల శీఘ్ర దర్శనం, కోడెల క్యూ లైన్లు పూర్తిగా భక్తులతో నిండిపోయాయి.స్వామి వారి దర్శనానికి దాదాపు 4 గంటల సమయం పడుతోంది,భక్తుల రాకతో ఆలయ పరిసరాలు కిక్కిరిసి పోయాయి,వాహనాలతో పార్కింగ్ స్థలం పూర్తిగా నిండిపోయింది. రాజన్నను దర్శించుకున్న భక్తులు అనుబంధ ఆలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాటు చేశారు. ఆలయ ఈవో రామకృష్ణారావు భక్తులు నిల్చుని ఉన్న క్యూలైన్లను పరిశీలించి, ఎప్పటికప్పుడు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

## రాజశేఖర్ మృతికి సిపిఐ టీజేఎస్ సంతాపం



**వనపర్తి, జూన్ 3 (నిఘా న్యూస్):** వనపర్తి పట్టణంలోని 19వ వార్డు గాంధీనగర్ కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు చాకలి రాజశేఖర్ సోమవారం గుండెపోటుతో మరణించడంతో సిపిఐ, టీజేఎస్ నాయకులు సంతాపం తెలిపారు. టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు ఎంఏ.ఖాదర్ పాషా, సిపిఐ పట్టణ కార్యదర్శి జే.రమేష్, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి. కుతుబ్ లు రాజశేఖర్ భౌతిక కాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని వారు పరామర్శించారు. ప్రజల కోసం పనిచేసిన రాజశేఖర్గుండెపోటుతోఅకాలమరణంపొందటం బాధాకరమన్నారు. ప్రభుత్వం ఆ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఐ నాయకులు రాంబాబు,స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ముథూట్ గ్రూప్... బ్రాండ్ అంబాసిడర్గా షారుఖ్ ఖాన్




**హైదరాబాద్, జూన్ 3 (నిఘా న్యూస్):** ముథూట్ బ్లూగా పేరొందిన 137 ఏళ్ల భారత దేశ వ్యాపార దిగ్గజం ముథూట్ పప్పచన్ గ్రూప్(ఎంపీజీ) తమ కొత్త బ్రాండ్ అంబాసిడర్గా షారుఖ్ ఖాన్ను నియమించినట్లు ముథూట్ పప్పచన్ గ్రూప్ ఛైర్మన్ థామస్ జాన్ ముథూట్ సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ దేశ ఆర్థిక వృద్ధి, ఆకాంక్షలను సాకారం చేసేందుకు ఎంపీజీకి గల నిబద్ధతకు ఈ భాగస్వామ్యం నిదర్శనం అన్నారు. ముథూట్ ఫిన్కార్ప్ లిమిటెడ్ సీఈవో షాజీ వర్గీస్ దేశీయంగా ముథూట్ ఫిన్కార్ప్ లిమిటెడ్(గ్రూప్ ఫ్లాగ్ షిప్ కంపెనీ), ముథూట్ మైక్రోఫిన్ లిమిటెడ్, ముథూట్ క్యాపిటల్ సర్వీసెస్ లిమిటెడ్, ముథూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వంటి ప్రముఖ ఎన్బీఎఫ్సీలకు ముథూట్ పప్పచన్ గ్రూప్ ప్రమోటరుగా ఉందన్నారు.

## తుక్కుగూడలో దశాబ్ది ఉత్సవాలు




**పహాడిషరీఫ్, జూన్ 3 (నిఘా న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని తుక్కుగూడలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మలిదశ ఉద్యమకారులు బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అధ్యక్షుడు జిల్లెల లక్ష్మయ్య, కౌన్సిలర్ సప్పిడి లావణ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరిగిందన్నారు. పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందాయన్నారు. నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చెందిందన్నారు. భవిష్యత్తులో పేద ప్రజలకు సంక్షేమ పథకాల అందాలన్నా రాష్ట్రం అన్ని రంగాలలో మరింత అభివృద్ధి చెందాలన్న బీఆర్ఎస్ ప్రభుత్వం రావాల్సిందే అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి కావాల్సిందే అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సామ్యూల్ రాజ్, బంటు రమేష్, శ్రీధర్ గౌడ్ నాదర్ ఖాన్, రవి తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ను కలిసిన తూప్రాన్ నేతలు



**తూప్రాన్, జూన్ 3 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాబుల్ రెడ్డి తూప్రాన్ మాజీ మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్ తన అనుచరులతో మాజీ ముఖ్యమంత్రి గజ్వేల్ ఎమ్మెల్యే చంద్రశేఖర రావును కలిశారు. తూప్రాన్ మండల సమస్యలపై మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు వివరించారు. ఎంపీ ఎన్నికలలో పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి తప్పకుండా గెలుస్తారని ధీమా వ్యక్తం చేస్తూ మాజీ ముఖ్యమంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్ రావుతో పాటు పట్టణ పార్టీ నాయకులు సత్య లింగం, కోరబోయిన ప్రవీణ్, సత్తార్, నరసింహులు, యాసీన్, ప్రభాకర్, బిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావుకు శుభాకాంక్షలు తెలిపిన నేతలు



**తూప్రాన్, జూన్ 3 (నిఘా న్యూస్):** మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన సందర్భంగా తూప్రాన్ మండల పార్టీ అధ్యక్షులు బాబుల్ రెడ్డి తూప్రాన్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాఘవేందర్ గౌడ్ మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్ పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సత్తార్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్ర మౌళీశ్వర ఆలయంలో అన్నదానం



**అల్వాల్, జూన్ 3 (నిఘా న్యూస్):** టెంపుల్ అల్వాల్ లోని చంద్ర మౌళీశ్వర ఆలయంలో సోమవారం స్వామివారికి ప్రత్యేక పూజలు జరిగాయి. అదే ఆలయ ఆవరణలో పేదలకు అన్న ప్రసాద వితరణ గావించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని ఆలయ కమిటీ సభ్యులు తెలి పారు. అన్న ప్రసాద వితరణకు దాతలు తమ విరాళాలు అందించ వచ్చునని, ఆలయ కార్యాలయంలో సంప్రదించాలని నిర్వాహకులు సూచించారు.

## బీరప్ప కుటుంబానికి సాక్షర భారత్ కోఆర్డినేటర్ల సాయం



**వలిగొండ, జూన్ 3 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పులిగిల్ల గ్రామంలో ఇటీవల ఆర్థిక సమస్యలతో ఆత్మహత్య చేసుకొని చనిపోయిన సాక్షర భారత్ కోఆర్డినేటర్ల మండల అధ్యక్షుడు బుగ్గ బీరప్ప కుటుంబానికి దశదిన కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కోఆర్డినేటర్, వివిధ గ్రామల కో ఆర్డినేటర్లు 33 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ కొమిరే బాలేశ్వర్, గ్రామ కోఆర్డినేటర్లు మస్కు నరసింహ, నీలం నరేందర్, బందెల రాజు, పోలెపాక బాలనరసింహ, మల్లం ధనమ్మ, కొత్తపెల్లి చైతన్య, రొయ్యల రజిత, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రమాద బీమా చెక్కు అందజేత



**గంభీరావుపేట, జూన్ 3 (నిఘా న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ప్రమాదవశాత్తు మరణించగా సోమవారం బాధిత కుటుంబ సభ్యులకు సిరిసిల్ల తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ నాయకులు చెక్కును అందజేశారు. గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన నూనె సత్యం ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా పార్టీ ప్రమాద బీమా రూ.2 లక్షల విలువగల చెక్కును భార్య లహరి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్, పట్టణ శాఖ అధ్యక్షుడు పెద్దవేణి వెంకట యాదవ్, ప్రధాన కార్యదర్శి గంధ్యదపు రాజు, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్ గడ్డమీది శ్రీకాంత్ రెడ్డి శేఖర్ గౌడ్ వెంకటేష్ దుబాసిరాజు కొత్తపల్లి శ్రీనివాసులతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు టీఎస్ హాస్పిటల్ కృషి




### అభినందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్, జూన్ 3 (నిఘా న్యూస్):** జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో టిఎక్స్ హాస్పిటల్ యాజమాన్యం ఉప్పల్ జర్నలిస్టులకు అందిస్తున్న రాయితీతో కూడిన ప్రీమియం హెల్త్ కార్డులను ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అంతకుముందు ఉప్పల్ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులందరికీ ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి డాక్టర్లు తగు వైద్య సూచనలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ జర్నలిస్టుల సంక్షేమం కోసం టిఎక్స్ హాస్పిటల్ యాజమాన్యం చేస్తున్న కృషిని అభినందించారు. వృత్తిరీత్యా జర్నలిస్టులు నిరంతరం ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, వారి ఆరోగ్య భద్రత కోసం తన వంతు సహాయ సహకారాలు కూడా అందిస్తామన్నారు. అంతకుముందు టిఎక్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఆపరేషన్ చీఫ్ డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల కోసం పనిచేస్తున్న జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం తాము ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని పేర్కొన్నారు. జర్నలిస్టులతో పాటు వారి కుటుంబ సభ్యులందరికీ కొన్ని పరీక్షలను ఉచితంగా మరికొన్ని పరీక్షలను అత్యంత చౌకగా అందిస్తామన్నారు. తమ ఆసుపత్రి అందిస్తున్న ప్రీమియం హెల్త్ కార్డుతో జర్నలిస్టులు ఎవరి సిఫార్సులు లేకుండానే నేరుగా హాస్పిటల్ కి వచ్చి రాయితీ ధరలకు పరీక్షలు చేయించుకుని ఉచితంగా వైద్యులను సంప్రదించ వచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ టీ ఎక్స్ హాస్పిటల్ అడ్మిన్ నవీన్, ఉప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డి. వెంకట్ రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరోత్తం రెడ్డి, సలహాదారులు ధూపాటి సురేష్, కంచుకట్ల శ్రీనివాస్, పల్లా మహేందర్ రెడ్డి, వడ్డేపల్లి కిషోర్, రాజు, క్లబ్ ఉపాధ్యక్షులు మాదిరాజు సురేష్, ఏవి శ్రీధర్ రావు, పారెల్లి సాగర్, కోశాధికారి ఆర్. యాదగిరి గౌడ్, సంయుక్త కార్యదర్శులు జి శివాజీ, జి శేఖర్, కార్యనిర్వాహక కార్యదర్శి ఎం అశోక్, డి రాజు పాల్గొన్నారు.

# నిరంతర సేవకుడు సురేష్ శెట్టి



### బిజెపి జిల్లా అధ్యక్షుడు నారాయణ

**వనపర్తి, జూన్ 3 (నిఘా న్యూస్):** సేవా కార్యక్రమాలకు మారు పేరు పూరి సురేష్ శెట్టి అని బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ అన్నారు. వనపర్తి పట్టణానికి చెందిన శ్రీ వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షుడు పూరి సురేష్ శెట్టికి ఇటీవల తమిళనాడు ఆసియా కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు డాక్టరేట్ అవార్డును ప్రకటించారు. ఈ సందర్భంగా సోమవారం బిజెపి నాయకులు ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా డి.నారాయణ మాట్లాడుతూ పూరి సురేష్ శెట్టి ఎన్నో సేవా కార్యక్రమాలు, ఆర్థిక సహాయాలు అందజేస్తూ అందరి మన్ననలు పొందారని ఆయన కొనియాడారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పూరి సురేష్ శెట్టి ఉన్నతమైన వ్యక్తి అని, ఒక ఆర్యవైశ్యునిగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి ఎంతోమందికి ఎన్నో రకాలుగా ఆదుకునే వ్యక్తి మన పార్టీ కార్యకర్త కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. బిజెపి వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము మాట్లాడుతూ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఆర్యవైశ్యులు 90 శాతం బిజెపికి మద్దతు ఇచ్చినందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు శ్రీశైలం, సీతారాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్, జిల్లా కోశాధికారి బాసెట్టి శీను, వనపర్తి నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు కుమారస్వామి రాష్ట్ర మహిళా మోర్చా అడిషనల్ కోశాధికారి జ్యోతి రమణ జిల్లా మాజీ అధ్యక్షురాలు కల్పన, సుమిత్రమ్మ, అర్చన వనపర్తి జిల్లా బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ విజయ్ కుమార్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# అలుపెరుగని పోరాట యోధుడు చుంచు రాజేందర్



- డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా సన్మానం
- ఏబిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి

**హన్మకొండ, జూన్ 3 (నిఘా న్యూస్):** దళిత, పీడిత అణగారిన మహిళా వర్గాల పక్షాన గత రెండు దశాబ్దాలుగా పోరాడుతూ సమాజంలో పోరాడే గొంతుకగా దళిత బహుజన ఫ్రంట్ డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ నిలిచారని అసైన్డ్ భూమిసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కలకొటి మహేందర్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం దేవన్నపేట గ్రామానికి చెందిన చుంచు రాజేందర్ డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఇటీవల నియమితుడైన సందర్భంగా హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద డిబిఎఫ్ ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించి అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం కలకోటి మహేందర్ మాట్లాడుతూ అసమానతలపై ఊరు-వాడకు ఉద్యమ వంతెన కట్టి రెండు దశాబ్దాలుగా అలుపెరుగని పోరు సాగిస్తున్న గొప్ప నాయకుడు చుంచు రాజేందర్ అని కొనియాడారు. రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి రావడంతో చుంచు రాజేందర్ పై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ తన బొందిలో ప్రాణం ఉన్నంతవరకు పీడిత వర్గాల తరపున పోరాడుతానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, నాయకులు మేకల సాంబయ్య, మోరే ఐలయ్య, గిన్నారపు ప్రసంగి, ఓదెల సురేష్, బొమ్మెన కుమార్, గిన్నారపు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు: డా.స్వప్న



**హైదరాబాద్, జూన్ 3 (నిఘా న్యూస్):** గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వ ఆసుపత్రులలో నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని, అదేవిధంగా ప్రసూతి వైద్య నిపుణులు, డాక్టర్లు గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వ ఆసుపత్రులలోనే సుఖ ప్రసవాలలో భాగంగా సాధారణ ప్రసవాలు చేయడానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని డాక్టర్ స్వప్న గర్భిణీ స్త్రీలకు సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటి, ప్రత్యేక ప్రోగ్రాం ఆరోగ్య అధికారిణి డాక్టర్ రేవతి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు, అస్వస్థతకు గురై ఆసుపత్రికి వచ్చిన ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు.అమీర్ పేట్ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం డాక్టర్ స్వప్న 50 మంది గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యంను అనుసరించి అవగాహన కల్పించారు. మహిళ గర్భం దాల్చిన వెంబడే సంబంధిత డాక్టర్లను సంప్రదించి, డాక్టర్ల సూచనల ప్రకారం ఆరోగ్య పరీక్షలు చేయించుకుని, ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు సంప్రదించి మాతా శిశు సంరక్షణ కార్డులో పేరు నమోదు చేయించుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రతి నెల వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. డాక్టర్లు సూచించిన మాత్రలు తప్పనిసరిగా క్రమం తప్పకుండా వినియోగించు కోవాలన్నారు. రక్తహీనత బారిన పడకుండా పోషక విలువలు కలిగిన ఆహారం సమయానుసారంగా సమతుల్యంగా తప్పనిసరి తీసుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీలందరూ డాక్టర్లు సూచించిన ప్రకారం ఆరోగ్య నియమావళిని పాటించి, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు చేయించుకుని గర్భిణీ స్త్రీలు అందరూ పండంటి శిశువులను జన్మనిస్తారని ఆకాంక్షించారు.

## బాధితులను పరామర్శించిన మాజీ మంత్రి



**కుంటాల, జూన్ 3 (నిఘా న్యూస్):** మండలం ఓల గ్రామానికి చెందిన మాజీ మంత్రి అల్లోల్ల ఇంద్రకరణ్ రెడ్డి వ్యక్తిగత పీఏ నాళం శ్రీనివాస్ తండ్రి నాళం గంగారాం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి గ్రామానికి చేరు కొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## సింగరేణి పైపులైన్ల లీకేజీలను అరికట్టాలి

### తాగునీటి వృథాపై యాజమాన్యం స్పందించాలి

### సింగరేణి జిఎంకు సిపిఐ కౌన్సిలర్ల బృందం వినతి



**కొత్తగూడెం, జూన్ 3 (నిఘా న్యూస్):** పట్టణ పరిధిలోని వివిధ బస్తీలు, కార్మిక వాడల్లో సింగరేణి సంస్థ త్రాగునీటి సరఫరాకు ఏర్పాటు చేసిన పైపులైన్లకు ఏర్పడిన లీకేజీలను అరికట్టాలని సిపిఐ పక్ష కౌన్సిలర్లు, నాయకుల బృందం సింగరేణి అధికారులను కోరారు. ఈ మేరకు పట్టణమరిధిలోని దుర్గకళామందిర్ సమీపంలో ఏర్పడిన పైపులైన్లు లీకేజి ప్రాంతాన్ని సోమవారం కౌన్సిలర్లు, నాయకుల బృందం సందర్శించింది. అనంతరం సింగరేణి సంస్థ సివిల్ జనరల్ మానేజర్ రాజ్ కుమార్కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు, కార్మికులు, మాజీ కార్మిక కుటుంబాల దాహార్తిని తీర్చేందుకు సింగరేణి సంస్థ పైపులైన్లు ఏర్పాటుచేసి నీటి సరఫరా చేపడుతోందని, చాలా యేండ్ల క్రితం ఏర్పాటుచేసిన పైపులైన్లు కావడంతో లీకేజీలు ఏర్పడి త్రాగునీరు వృధా అవుతోందని, నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. యాజమాన్యం స్పందించి పైపులైన్లకు ఏర్పడిన లీకేజీలను అరికట్టాలని, క్రమంతప్పకుండా నీటి సరఫరా చేపట్టాలని కోరారు. ప్రతినిధి బృందంలో నాయకులు, కౌన్సిలర్లు గెడ్డాడు నగేష్, మాచర్ల శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, యూసుఫ్, బోయినవిజయ్ కుమార్, అజీజ్, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ లో పేకాటరాయుళ్ల అరెస్ట్

### 30 వేల నగదు ఆరు స్మార్ట్ ఫోన్లు స్వాధీనం



**ఉప్పల్, జూన్ 3 (నిఘా న్యూస్):** గుట్టుచప్పుడు కాకుండా ఓ హొటల్లో పేకాట ఆడుతున్న ఏడుగురిని ఉప్పల్ పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం ఉప్పల్ న్యూ భరత్ నగర్ సిగ్మా హొటల్ రూమ్ నెంబర్ 411 లో పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు ఉప్పల్ పోలీస్ ఆదివారం రాత్రి 7 గంటల ప్రాంతంలో సిగ్మా హొటల్ పై దాడి చేయగా రూమ్ లో ఉప్పల్ స్వరూప్ నగర్ కు చెందిన తిర్పెల్లి సమ్మయ్య (52), శ్రీనగర్ కాలనీ వాసి గడ్డం ప్రభాకర్ రెడ్డి(63), ఉప్పల్ సరస్వతీ నగర్ కు చెందిన సిక మహేష్(33), సరస్వతి నగర్ కు చెందిన గొరిగే మహేష్ (36), భరత్ నగర్ వాసి పంచేద్దుల ఆంజనేయులు (52), ఉప్పల్ బీరప్ప గడ్డ కు చెందిన గొరిగే ఐలయ్య (53), ఉప్పల్ భరత్ నగర్ కు చెందిన బార్ల కృష్ణ (40) ఏడుగురు వ్యక్తులు డబ్బులు బెట్టింగ్ పెట్టి పేకాట ఆడుతున్నారు. వారిని అరెస్టు చేసి వారి దగ్గర నుంచి రూ.30,770 నగదు ఆరు స్మార్ట్ ఫోన్ లు, రెండు సెట్ల ప్లే కార్డ్స్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని ఎస్ఐ రమేష్ తెలిపారు.

## నేను నాయకుడిని కాదు సేవకుడిని

### ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి



**ఉప్పల్, జూన్ 3 (నిఘా న్యూస్):** తాను నాయకుడిని కాదని మీ సేవకుడు నని ప్రజాదర్బార్ ద్వారా ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి అహర్నిషలు కృషి చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇం చార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నియోజకవర్గ పరిధిలోని వివిధ కాలనీల్లో నెలకొన్న సమస్యలపై తన నివాసానికి విచ్చేసిన ప్రజల వద్ద నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార చర్యలు చేపట్టే విధంగా కృషి చేస్తానన్నారు. ప్రజా సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండదండలతో పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని వెల్లడించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సేవ కోసం నిరంతరం పాటు పడతానని పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు రోజు తన నివాసానికి వచ్చి తమ సమస్యలను వివరిస్తూ వినతి పత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు.

## గుడిసె కూలిన బాధితుడికి సాయం



**మల్కాజిగిరి, జూన్ 3 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హనుమంతరావు ఆదేశాలు మేరకు సోమవారం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పిట్టల నాగ రాజు వినాయక్ నగర్ డివిజన్ లో ఆదివారం కురిసిన వర్షానికి గుడిసె కోల్పోయిన బాధితుడికి ఆర్థిక సహాయంతో పాటుగా నిత్యా వసర సరుకులను అంద చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అర్వ రాజు, నరేందర్,పీఎన్ ఆర్ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## ఓట్ల లెక్కింపులో నిబంధనలు పాటించాలి




**విశాఖపట్నం, జూన్ 3 (నిఘా న్యూస్):** పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపులో ఎన్నికల సంఘం పేర్కొన్న నిబంధనలు ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా ఇచ్చిన ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని విశాఖ జిల్లా ఎన్నికల అధికారి మల్లికార్జున స్పష్టం చేశారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల పరిధిలోని ఈఈఈ బ్లాక్ లో ఏర్పాటు చేసిన లెక్కింపు కేంద్రంలో సోమవారం ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించారు.

## రోగులకు బిఆర్ఎస్ పండ్ల పంపిణి



**మల్కాజిగిరి, జూన్ 3 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ముగింపు ఉత్సవాలలో భాగంగా సోమవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అదేశాల మేరకు నేరేడ్మెట్ డివిజన్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, రోగులకు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్య క్రమంలో పీహెచ్సీ ఇం ఛార్జ్ కపూర్,మాజీ కార్పొ రేటర్ ఎన్.జగదీష్ గౌడ్, సీనియర్ నాయకులు రావుల అంజయ్య,బద్దం పరశురాంరెడ్డి, కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, మధు సూధన్ రెడ్డి, శ్యామ్, రమేష్, సుధీర్, ఉమేశ్ తదితరు లు పాల్గొన్నారు.

## పాలిసెట్ లో ద్వితీయ స్థానం సాధించిన మీర్పేట్ విద్యార్థి



**బాలాపూర్, జూన్ 3 (నిఘా న్యూస్):** తెలంగాణ పాలిసెట్ 2024 ప్రవేశ ఫలితాల్లో మీర్పేట్ త్రివేణీ నగర్ కు చెందిన కె లలిత్ మనోహర్ గుప్తా 120 మార్కులకు గాను 119 మార్కులు సాధించి రాష్ట్రంలో ద్వితీయ స్థానం సాధించారు. తండ్రి కిషోర్ డీ ఆర్ డి ఓ ఉద్యోగి కాగా తల్లి ప్రభుత్వ ఉపాధ్యాయు రాలుగా పనిచేస్తున్న వీరు తమ కుమారుడు రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించడం గర్వకారణంగా ఉందని అన్నారు. విద్యార్థి గురువులు హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఆకాంక్షించారు.

## ఘనంగా ఎన్ఎఫ్ఐడబ్ల్యు ఆవిర్భావ వేడుకలు



**మేడిపల్లి, జూన్ 3 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భగత్ సింగ్ నగర్ కాలనీలో ఎన్ఎఫ్ఐడబ్ల్యు మేడిపల్లి మండల కార్యదర్శి సిహెచ్.మాధవి ఆధ్వర్యంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యు 70వ, ఆవిర్భావ దినోత్సవాన్ని వేడుకలు సోమవారం ఘనంగానిర్వహించడంజరిగినది.ఈ కార్యక్రమమునకు జెండా ఆవిష్కరణ జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి లక్ష్మి ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఎఫ్ఐడబ్ల్యు స్థాపించి 70 సంవత్సరాలు పూర్తిచేసుకుందని ఈ సమైక్య మహిళల హక్కు కోసం పోరాడుతూ మహిళలకు జరుగుతున్న అన్యాయాలని ఎప్పటికప్పుడు ఎండగడుతూ మహిళల పక్షాన నిలబడుతుందని అన్నారు. ప్రతి ఉద్యమంలో ముందు వరుసలో మహిళ సమైక్య పాల్గొంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే.ప్రమీల, బికేఎంయు మండల కార్యదర్శి కే.మహాలక్ష్మి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జ్యోతి, భగత్ సింగ్ నగర్ కాలనీవాసులు రాజమ్మ, నరసమ్మ, మేకల లక్ష్మి, బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలు అంటే అరచేతిలో వైకుంఠమే

### ఏ ఎస్ రావు నగర్ లో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు



**ఏ ఎస్ రావు నగర్, జూన్ 3 (నిఘా న్యూస్):** ఏ ఎస్ రావు నగర్ డివిజన్ లో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలు జరుపుకుంటున్నందుకు చాల సంతోషంగా వుందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకోసం చావు నోట్లో తల పెట్టి 15 సంవత్సరాలు రాజీలేని పోరాటం చేసి అమరవీరుల త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని, స్వరాష్ట్రం సిద్ధించాక పదేండ్లలో అటు అభివృద్ధి, ఇటు సంక్షేమంలో ఏరంగంలో చుసిన తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దారు. ఇదంతా అధినేత కేసీఆర్ వల్లే సాధ్యమైందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర చిహ్నం నుంచి కాకతీయ కళాతోరణం, చార్మినార్ను తొలగించడం అంటే తెలంగాణ చరిత్రను చేరిపేయడమేనని పేర్కొన్నారు. అలంటి ఆలోచనను కాంగ్రెస్ ప్రేభుత్వం విరమించుకోవాలని కోరుతున్నాము. కేసీఆర్ పదేండ్లలో యాభై ఏండ్ల అభివృద్ధి చేసి చూపిస్తే ఐదు నెలలలోనే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఐదేండ్లు వెనక్కి తీసుకుపోయింది. రైతులు శ్రమించి పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వాళ్ళ కాంగ్రెస్ పాలనలో రైతులకు మిగిలింది కన్నీళ్లే. 420 హామీలు, ఆరు గ్యారెంటీల పేరుతో అరచేతిలో వైకుంఠం చూపించి ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. అన్ని రంగాల్లోనూ కాంగ్రెస్ వైఫల్యం చెందింది. ఎన్నికల ముందు ఒకమాట, ఎన్నికల తరువాత ఒకమాట ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయమని అడిగితె ముఖ్యమంత్రి ఏ ఊరికిపోతే ఆ ఊరి దేవుడిపై ఒట్టు చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో చెప్పారు కానీ ఏమి చేయలేక పోయారు. పదేండ్ల మోడీ పాలనలో దేశంకు, తెలంగాణ రాష్టానికి చేసింది ఏమి లేదు తెలంగాణ నేలపై విషం చిమ్మడం, తెలంగాణ కు సాగు నీటి ప్రాజెక్టు కు జాతీయ హొదా ఇవ్వలేదు. ఒక నవోదయ, ఒక మెడికల్ కాలేజ్ ఇవ్వలేదు. నిత్యావసర ధరలు, పెట్రోల్, డీసెల్ ధరలు పెంచుతూ, ప్రభుత్వ సంస్థలను ప్రవేటీకరణ చేస్తూ ప్రజల నడ్డి విరుస్తున్నారు. ఎప్పటికైనా ప్రజల పక్షాన నిలబడేది బీఆర్ఎస్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ బి కాలనీ కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, జి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మైపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్దాపురం కుమారస్వామి బేతాళ బాలరాజు, షేర్ మణెమ్మ శిరీష రెడ్డి, లక్ష్మి నారాయణ, సింగారపు మనమ్మ, మురళి పంతులు, రహీమ్, గుమ్మడి రాజయ్య, సింగారపు రాజు, మాట్లగిరి, రాజిరెడ్డి, పిట్టల రాజు, శివదేవ చారి, దేవి రాజు, సత్యనారాయణ, రామ్ భద్రయ్య, భాస్కర్ సత్యనారాయణ గౌడ్, గడ్డం శీను, మొగులయ్య,, పంతులు నరసింహ, సకినాల రవి, పెద్దాపురం కుమార్, గోవర్ధన చారి, ఎంపీ దాసు, హరినాథ్ రెడ్డి, సాంబశివరెడ్డి, సరిత, కవిత, మౌనిక, ప్రమోదు, రేణుక, గణపతి రెడ్డి, బి శ్రీనివాస్ రెడ్డి,పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మైసమ్మ దేవాలయంలో బిజెపి పూజలు



**గోల్నాక, జూన్ 3 (నిఘా న్యూస్):** మూడవసారి దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ ఎన్నిక కావాలని అమ్మవారిని ప్రార్థిస్తూ గోల్నాకలోని జైస్వాల్ గార్డెన్ మైసమ్మ దేవాలయంలో బిజెపి నాయకులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోకసభ ఎన్నికల్లో విజయం ఎన్డీయే కూటమిదేనని ఎగ్జిట్ పోల్స్ వెల్లడించిన సందర్భంగా సీనియర్ బిజెపి నాయకుడు చింతల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మైసమ్మ దేవాలయంలో 101 కొబ్బరి కాయలను కొట్టి పూజలు నిర్వహించి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా చింతల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ ముచ్చటగా మూడో సారి నరేంద్ర మోడీ ప్రధాని కావాలని, భారతీయ జనతా పార్టీ 400 సీట్లతో పాటు తెలంగాణలో డబల్ డిజిట్ నంబర్ తో గెలుపొంది ఘన విజయం సాధించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు చెప్పారు. ప్రధాని మోడీ పదేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు పార్టీని గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంబర్ పేట అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి ఓబీసీ సెల్ జాయింట్ కన్వీనర్ ఎం. అనిల్ చారి, స్థానిక బిజెపి నాయకులు దిలీప్ శర్మ, అనూప్, వినోద్, శ్రీధర్, జి.రాములు యాదవ్, పి.శ్రీహరి చారి, టి.నాని, పి.రామస్వామి, ఎం.గణేశ్ గాడ్, నర్సింగ్, ఎ.నరేశ్, వేంకటేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గాండ్ల, తెలికుల సంఘం కార్యాలయం ప్రారంభం



**విశాఖపట్నం, జూన్ 3 (నిఘా న్యూస్):** విశాఖ నగరంలోని దండుబజార్ వద్ద అఖిల గాండ్ల, తెలికుల సంక్షేమ సంఘం నూతన కార్యాలయం ప్రారంభోత్సవాన్ని సంఘం నూతన అధ్యక్షుడు డాక్టర్ దాడి సత్యనారాయణ ట్రస్టు బోర్డు సంస్థ చైర్మన్ పెబ్బిలి రవికుమార్ ప్రారంభించారు. సోమవారం జరిగిన కార్యాలయం ప్రారంభోత్సంలో పలువురు కమిటీ సభ్యులు, కుల సంఘం పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. అనంతరం దాడి సత్య నారాయణ మాట్లాడుతూఈ సంఘానికి మంచి చేయాలనే లక్ష్యంతో తెలికుల కులస్థులను ఒక తాటిపైకి తీసుకు రావాలనే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. ప్రతికుల సభ్యులకు ఇళ్లు లేని వారికి ఇళ్లు అందించడంతో పాటు, చాలా మందికి సామాజికంగా అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ట్రస్టు బోర్డు చైర్మన్ పెబ్బిలి రవికుమార్ ఆధ్వర్యంలో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామన్నారు. విశాఖ జిల్లాలో ఏ సంఘానికి ఇంతటి కార్యాలయం లేదన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేస్తామన్నారు.త్వరలోనే సంఘం కార్యాలయంలో ఏసీడార్మిటరీ సేవలు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. వివిధ పనుల నిమిత్తం విశాఖ జిల్లా సంఘం కార్యాలయంలో ఉండే డార్మిటరీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ట్రస్టు బోర్డు చైర్మన్ రవికుమార్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో 10వ తరగతి, ఇంటర్మీడియట్ లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు తన తండ్రి పేరు పైన ప్రతిభ అవార్డులతో పాటుగా నగదు సహాయం,ప్రతి ఏడాది వివాహ పరిచయ వేదిక, కార్తీకమాసంలో వన భోజనం, రానున్న కాలంలో ప్రభుత్వ సహాయంతో జిల్లాలో కళ్యాణ మండపం ఏర్పాటు చేస్తామన్నారు. సంఘంలోని ప్రతి సభ్యునికి నిత్యం అందుబాటులో ఉంటూ వారి కష్టాలను తీర్చే బాధ్యత మేము తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు కన్వీనర్ ఏర్నేటి తాత రావు, కార్యదర్శులు చిత్రడ అప్పారావు, పేరూరి గణేష్, కోశాధికారి ఎర్నేటి సన్యాసిరావు, ఏపి గాండ్ల కార్పొరేషన్ డైరెక్టర్ కనక సూర్య పద్మావతి,లీగల్ అడ్వజర్ తెలుకల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సిద్దేశ్వర స్వామికి టిడిపి మొక్కులు





**తిరుపతి, జూన్ 3 (నిఘా న్యూస్):** శ్రీ సిద్దేశ్వర స్వామికి తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు జగన్నాథం ఆధ్వర్యంలో తన మిత్రబృందం కుటుంబ సభ్యులు అందరూ అందరూ బాగుండాలి అందులో నేనుండాలి అనే నినాదంతో రాష్ట్ర ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలంటే చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని తలకోన శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయంలో మొక్కులు మొక్కుకున్నారు, చిత్తూరు తిరుపతి ఉభయ జిల్లాల చంద్రగిరి నియోజకవర్గంలో ని తలకోన శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయంలో సోమవారం జగన్నాథం మిత్ర బృందం మిత్ర బృందం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ముక్కులు మొక్కుకున్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలు ఈ ఐదేళ్ల వైసీపీ పాలనలో పడిన ఇబ్బందులు మళ్లీ పడకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించుకుని పోవాలంటే మార్పు కావాలని రాష్ట్రంలోని ప్రజలందరూ కోరుకుంటున్నారని అందుకే మళ్ళీ మన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి పట్టం కట్టి రాష్ట్రాన్ని తన చేతుల్లో పెట్టాలని ప్రజలందరూ ఓటు ద్వారా తెలియజేస్తున్నారని గతంలో వైయస్ జగన్మోహన్ రెడ్డికి 152 సీట్లు వస్తాయని చెప్పిన అతనే నేడు టిడిపికి 160 స్థానాలు వస్తాయని చెప్పడం ఇందుకు కారణం ప్రజలలో మార్పు కోరుకున్నారు. అలాగే నేడు జరగనున్న ఎన్నికల కౌంటింగ్ లో ఇటువంటి ఆటంకాలు కలుగకుండా ప్రశాంతంగా కౌంటింగ్ జరగాలని కోరుకుంటూ ఎన్డీఏ కూటమి పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ప్రశాంత వాతావరణ కోసం కోరుకుంటూ అందరూ ప్రశాంతంగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు జగన్నాథం మిత్రబృందం రామారావు అలాగే శివాజీ వరుణ్ తేజ,నిఖిల్ తేజ, కుటుంబ సభ్యులు హేమ తేజశ్రీ రోహిత్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైష్ణవ అపర ఏకాదశి వేడుకలు



**లోకేశ్వరం, జూన్ 3 (నిఘా న్యూస్):** మండలంలోని భాగపూర్ శివారులో గల శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో సోమవారం వైష్ణవ అపర ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామివారికి అభిషేకం, విశేష పుష్పార్చన, తులసి మాల అలంకరణ వంటి ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు నరసింహ స్వామి ఘనంగా నిర్వహించారు. పూజ అనంతరం భక్తులకు స్వామివారి ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలను అందచేశారు.

## దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలు

### హాజరైన మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి



**ఉప్పల్, జూన్ 3 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల్లో భాగంగా సోమవారం గండ మైసమ్మలో గల మేడ్చల్ జిల్లా పార్టీ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ జెండాతో పాటు జాతీయ జెండా ఆవిష్కరణ కార్య క్రమంలో ముఖ్యఅతిథిగా మేడ్చల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శంబిపూర్ రాజు, కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రాగిడి లక్ష్మారెడ్డి శంబిపూర్ రాజు, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఎంతోమంది అమరవీరుల త్యాగ ఫలితంగానే స్వరాష్ట్రం సిద్ధించిందని ఈ సందర్భంగా అమరవీరుల త్యాగాలను వారు గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు,130 డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి, పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఉద్యమకారులు మహిళా సోదరిమణులు డివిజన్ అధ్యక్షులు మాజీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులను సన్మానించిన సీతక్క



**వరంగల్, జూన్ 3 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని హంటర్ రోడ్ లోని డి కన్వెన్షన్ హాల్ లో సోమవారం జరిగిన తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులు అందర్నీ సన్మానించడం జరిగింది. అందులో భాగంగా న్యాయవాది దయ్యాల సుధాకర్ కురుమను మంత్రి సీతక్క శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హన్మకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి సిరిసిల్ల రాజయ్య కార్పొరేటర్లు తదితర నాయకులు ఉద్యమకారులు కార్యకర్తలు వివిధ రంగాలలో ఉద్యమ సమయంలో ఉద్యమం చేసిన వందలాది మందికి సన్మానించారు.

## స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు



**పెద్దపల్లి, జూన్ 3 (నిఘా న్యూస్):** ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని సోమవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి, ధర్మపురి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వేదపండితుల మధ్య పెద్దపల్లి ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించారు. శాలువాలతో సత్కరించి, లక్ష్మీ నరసింహ స్వామి వారి ప్రతిమను బహుకరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్ ల బందోస్తును పరిశీలించిన సిపి



**హైదరాబాద్, జూన్ 3 (నిఘా న్యూస్):** లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ ను పురస్కరించుకొని పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్ లను సందర్శించి అక్కడి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను, భద్రత పరమైన అంశాలను సిపి పరిశీలించి, కౌంటింగ్ బందోబస్తుకు వచ్చిన పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ కౌంటింగ్ సెంటర్ వద్ద మంగళవారం 144 సెక్షన్ అమలులో ఉంటుందని,ఎవరకు కూడా నిబంధనలు ఉల్లంఘించ కుండా సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆదే విధంగా కౌంటింగ్ సెంటర్ వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా, ట్రాఫిక్, భద్రత పరమైన సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులకు సిపి సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

### న్యాయం చేయాలని రెండు గంటల పాటు రహదారిపై బైఠాయింపు





**గంభీరావుపేట, జూన్ 3 (నిఘా న్యూస్):** రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి చెందిన సంఘటన గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో గొల్లపల్లి ఎల్లయ్య (56)అనే వ్యక్తి సైకిల్ పై రోడ్డు దాటుతుండగా అటు నుంచి వస్తున్న కారు ఢీకొనడంతో ఎల్లయ్యకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేస్తుండగానే మృతి చెందినట్లు మృతుని బంధువులు తెలిపారు. పోస్టుమార్టం నిర్వహించడంలో పోలీసులు నిర్లక్ష్యం వహించారని, మృతదేహాన్ని సైతం గ్రామానికి రాకుండా ఆపుతున్నారని మృతుని బంధువులు ఆరోపించారు. గోరంటాల గ్రామంలోని కామారెడ్డి- సిరిసిల్ల ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన వ్యక్తం చేశారు. మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మృతదేహం వచ్చేంతవరకు ధర్నా విరమించేది లేదని బంధువులు దాదాపు రెండు గంటల పాటు కూర్చున్నారు. రెండు గంటల పాటు ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగింది. ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. గంభీరావుపేట ఎస్సై రామ్మోహన్ సంఘటన స్థలానికి చేరుకొని మృతుడి బంధువులను ఎంత సముదాయించిన వినలేదు.సమాచారం తెలుసుకున్న ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని మృతుని బంధువులతో మాట్లాడి కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో బంధువులు ఆందోళన విరమించారు.

# ఓట్ల లెక్కింపులో నిబంధనలు పాటించాలి

### మలివిడత శిక్షణలో జిల్లా కలెక్టర్

**విశాఖపట్నం, జూన్ 3 (నిఘా న్యూస్):** పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల లెక్కింపులో ఎన్నికల సంఘం పేర్కొన్న నిబంధనలు, ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా ఇచ్చిన ఆదేశాలను తు.చ. పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున స్పష్టం చేశారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా లెక్కింపు ప్రక్రియ సజావుగా నిర్వహించేలా అధికారులు, సిబ్బంది పూర్తిగా సన్నద్ధం కావాలని, ఆత్మవిశ్వాసంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. పార్లమెంటు స్థానానికి పోలైన పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపునకు కేటాయించిన అధికారులకు, సిబ్బందికి ఏయూ ఇంజనీరింగ్ కళాశాల పరిధిలోని ఈఈఈ బ్లాక్ లో ఏర్పాటు చేసిన లెక్కింపు కేంద్రంలో సోమవారం ప్రత్యక్ష శిక్షణ శిబిరం నిర్వహించారు. బ్యాలెట్ ఓట్లను విభజించుట, లెక్కించుట, నివేదికలు తయారు చేయుట తదితర అంశాలపై పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి, ఏడీసీ కె.ఎస్. విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్ అవగాహన కల్పించారు. వాలిడ్, ఇన్వాలిడ్ ఓట్లను విభజించిన తర్వాత అనుసరించాల్సిన పద్ధతులు, విధివిధానాల గురించి వివరించారు. ఈటీపీబీఎస్ ఓట్ల లెక్కింపులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. పార్లమెంటు నియోజకవర్గ కౌంటింగ్ పరిశీలకులు, పోలీస్ కమిషనర్ డా.ఎ. రవిశంకర్ తో కలిసి శిక్షణ శిబిరాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ పలు అంశాలపై లెక్కింపు విధుల్లో భాగస్వామ్యమయ్యే అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఎన్నికల సంఘం నిబంధనలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, ఆ మేరకు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని చెప్పారు. సందేహాలుంటే శిక్షణ సమయంలోనే నివృత్తి చేసుకోవాలని, ఆత్మ విశ్వాసంతో విధులు నిర్వర్తించాలన్నారు. విధులకు హాజరయ్యే ప్రతి ఒక్కరూ విధిగా ఐడీ కార్డులు ధరించాలని, మొబైల్ ఫోన్లను తీసుకురావద్దని సూచించారు. నిర్ణీత సమయానికి కేంద్రానికి చేరుకోవాలని, పోలీస్ సిబ్బందికి సహకరించాలని పోలీసు కమిషనర్ డా.ఎ. రవిశంకర్ విజ్ఞప్తి చేశారు. శిక్షణ కార్యక్రమంలో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, ఏఆర్వోలు, అదనపు ఆర్వోలు, కౌంటింగ్ సూపర్ వైజర్లు, అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కౌంటింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు

### జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు







**తిరుపతి, జూన్ 3 (నిఘా న్యూస్):** సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరగనున్న నేపథ్యంలో జిల్లా కౌంటింగ్ అబ్జర్వర్ కె.వి. మోహన్ రావు , (ఐజి స్పోర్ట్స్), జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజుతో కలిసి శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల వద్ద పర్యటించి, కౌంటింగ్ కేంద్రం వద్ద ప్రస్తుతం అమలులో ఉన్న భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం పాటిస్తున్న బందోబస్తు ప్రణాళికను గురించి జిల్లా ఎస్పీ ఐజికి వివరించారు. ప్రతి పాయింట్ ను క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసి ప్రస్తుతం అమలులో ఉన్న భద్రతా చర్యలను సమీక్షించారు. ఏజెంట్లు, కౌంటింగ్ సిబ్బంది కౌంటింగ్ కేంద్రంలోకి వెళ్లి వచ్చే ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్ లు, యాక్సెస్ కంట్రోల్, బారికేడింగ్ ల ద్వారా కౌంటింగ్ కేంద్రం లోపల చేసిన భద్రత ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. కంట్రోల్ రూమ్ ను తనిఖీ చేసి ద్వారా మహిళా యూనివర్సిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును జిల్లా ఎస్పీ వివరించారు. అత్యవసర మార్గాన్ని చూపిస్తూ అంబులెన్స్ లు, ఫైర్ ఇంజన్లు, వంటి ఇతర అత్యవసర వాహనాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేశామన్నారు. అనంతరం కౌంటింగ్ అబ్జర్వర్ స్పోర్ట్స్ ఐ.జి కె.వి మోహన్ రావు.,జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్. విధి నిర్వహణలో ఉన్న పోలీసులకు తగిన సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకట్రావు పరిపాలన,సిటీ డిఎస్పి పైడేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఓట్ల లెక్కింపు..

# 400 మంది పోలీసు సిబ్బందితో కౌంటింగ్ బందోబస్తు



### ఫలితాల అనంతరం ర్యాలీలు సభలు నిషేధం

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**వరంగల్, జూన్ 3 (నిఘా న్యూస్):** రేపు అనగా జూన్ 4 మంగళవారం రోజు ఏనుమాముల మార్కెట్ లో ఏర్పాటు చేసిన వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గం ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించిన వరంగల్ పోలీస్ కమిషనర్. ఈ బందోబస్తులో విధులు నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బందితో వరంగల్ పోలీస్ కమిషనర్ ఏనుమాముల మార్కెట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు కేంద్రానికి కేవలం ఎంపీ ఎన్నికల్లో పోటీదారులు, సంబంధిత ఏజెంట్లు, పాసులు ఉన్నవారికి మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ పూర్తి అయిన తర్వాత ఎటువంటి ర్యాలీలు, సభలకు అనుమతి లేదని ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. కౌంటింగ్ కేంద్రాల నందు, బయట ప్రాంతంలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాలలోనికి అనుమతులు ఉన్న వ్యక్తులను మాత్రమే అనుమతిస్తారని సాధారణ ప్రజలు కు అనుమతి లేదని సిపి తెలియజేశారు. అధికారులు తమకి అప్పగించిన విధులను సక్రమంగా నిర్వహించి ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని విజయవంతం ముగించాల్సిన బాధ్యత ప్రతి పోలీస్ అధికారిపై ఉందని.ముఖ్యం రేపు వరంగల్ కమిషనరేట్ పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున ఊరేగింపులు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని ఎవరైనా ఉత్తర్వులను అతిక్రమిస్తే చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ తెలిపారు. అంతకు ముందు ఓట్ల లెక్కింపు వేళ పోలీస్ అధికారులు నిర్వహించాల్సిన విధులను సంబంధిత అధికారులు విధులు నిర్వహించే పోలీస్ అధికారులకు వివరించారు.ఈ సమావేశంలో డీసీపీ లు రవీందర్, అబ్దుల్ బారీ, అదనపు డీసీపీ రవి తోపాటు ఏసీపీ లు, ఇన్స్ స్పెక్టర్లు, ఆర్.ఐ లు, ఎస్. ఐలు, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# శిష్యుడిని సన్మానించిన గురువు

- పాఠాలు చెప్పిన ఉపాధ్యాయుడు డా.రవీందర్ రెడ్డి
- ఎస్సైగా ఎదిగిన శిష్యుడిని సన్మానించిన వైనం




**షాద్ నగర్, జూన్ 3 (నిఘా న్యూస్):** సమాజంలో పోలీసు వృత్తి అత్యంత బాధ్యతాయుతమైందని కేశంపేట ఎస్సై లింగం తెలిపారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సామ రవీందర్ రెడ్డి షాద్ నగర్ నియోకవర్గంలోని కేశంపేట్ ఎస్ఐగా పని చేస్తున్న లింగంను కలుసుకొని సన్మానించారు. ఎస్సైకు గురువైన డాక్టర్ సామ రవీందర్ రెడ్డి కేశంపేట పోలీస్ స్టేషన్ కు వెళ్లి అభినందించి సన్మా నించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పాఠాలు చెప్పిన శిష్యులు సమాజంలో ఉన్నత స్థాయిలో కనిపించినప్పుడు ఆ గురువులకు అత్యంత సంతోషకరమైనటువంటి సందర్భం మరొకటి లేదని చెప్పారు. తాను విద్య బోధించినటువంటి లింగం ఎంతో ఇష్టమైనటువంటి పోలీసు వృత్తిని ఎంచుకొని కష్టపడి దాన్ని సాధించి కేశంపేట ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నారని, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గురువైన డాక్టర్ రవీందర్ రెడ్డి వెళ్లి ఎంతో సంతోషంగా శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై లింగం మాట్లాడుతూ తనకు చదువు చెప్పిన గురువు ఇంత దూరం పోలీస్ స్టేషన్ కు వచ్చి సన్మానించడం చాలా సంతోషం కలిగించిందని తెలిపారు. ఏ విద్యార్తులు అయినా తల్లిదండ్రుల తర్వాత గొప్పగా ఎదగాలని కోరుకునే ఏకైక వ్యక్తి గురువే అని చెప్పారు. ఈ పోలీసు వృత్తి అత్యంత సంతృప్తికరంగా ఉందని తన సమయాన్ని ఎక్కువగా సమాజ సమస్యల పైన దృష్టి పెట్టినప్పుడు మంచి రిజల్ట్ వచ్చినప్పుడు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని, అలాగే పౌరులు చట్టాన్ని అతి క్రమించకుండా చట్టపరిధిలో ఎవరి పనులు వారు చేస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని పోలీస్ స్టేషన్లో సగానికి పైగా కేసులు తగ్గిపోతాయని చెప్పారు. అలాగే ఇటీవల ఎక్కువగా జరిగే సైబర్ క్రైమ్ల పైన ప్రజలు కనీస అవగాహన కలిగి ఉండాలని ఏ చిన్న సాంకేతికపరమైన సైబర్ క్రైమ్ కు గురైనా వెంటనే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని కోరారు. చిన్న విషయాలకి కొట్లాటలకు దిగొద్దని ముఖ్యంగా విద్యార్థులు విద్యార్థి స్థాయిలో ఎలాంటి గొడవలకు వెళ్ళకూడదని చెప్పారు. ఏదైనా పోలీస్ కేసు జరిగినప్పుడు వారి విద్యా ఉద్యోగ భవిష్యత్ లో చాలా ఇబ్బందులు వస్తాయని పేర్కొన్నారు. గురువైన డాక్టర్ రవీందర్ రెడ్డి చెప్పిన మంచి మాటలు తనకు ఎంతో ప్రేరణ ఇచ్చేవని చెప్పారు. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ లింగం ఎక్కడ విధి నిర్వహించినా మంచి పేరు తెచ్చుకున్నందుకు ఎంతో గర్వంగా ఉందని ప్రతి గురువు కోరుకునేది తన విద్యార్థులు మంచి స్థాయిలో ఉండాలని అప్పుడే వృత్తికి న్యాయం చేకూర్చిన ఫీలింగ్స్ ఉంటాయని తెలిపారు. ఎస్సై లింగం విద్యార్థి స్థాయి నుంచి ఎంతో కష్టపడి చదువు కొనసాగిస్తూ జైలు వార్డన్ గా, ఎక్సైజ్ కానిస్టేబుల్ గా, ఉద్యోగాలు పొంది చివరిగా తను అనుకున్న ఎస్ఐ ఉద్యోగాన్ని సాధించినందుకు సంతోషంగా ఉందని తెలిపారు.

## బూరుగుపాడులో రాష్ట్ర అవతరణ వేడుకలు

### సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి



**డోర్నకల్, జూన్ 3 (నిఘ న్యూస్):** తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ ఆదేశాల మేరకు ఘనంగా జాతీయ జెండాను ఆవిష్కరించామని కాంగ్రెస్ నాయకులు నందిగామ రామ్ రెడ్డి తెలిపారు. మండలంలోని బూరుగుపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు డీజే పాటలతో జండా ఆవిష్కరణ అనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్ పంచారు. ఈ సందర్భంగా నందిగామ రామ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అవతరణ పదేండ్ల పండుగ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగిందని ఆనాడు కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేశారని. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ గోపిరెడ్డి నందిగామ వెంకటరెడ్డి అనంతరెడ్డి, దబ్బ శ్రీను, వంకాయల పాటి రామరావు కొత్త ఉపేందర్ తోట అప్పారావు. సురేష్. సోమనబోయిన నరసింహ రావు, సిపిఎం గ్రామ అధ్యక్షుడు అందగాని శ్రీనివాస్ చిట్టూరి రామయ్య మద్ది రంగయ్య నందిగామ బిక్షం రెడ్డి బోదెల వెంకన్న వేల్పుల సందీప్, ఆదిమల్ల సైదులు. నల్ల సురేష్. కందుల సత్యం దబ్బా ముత్యాలరావు దెబ్బ అజయ్. రాము కడియాల సతీష్ లింగన్న బోయిన ఉపేందర్ అయినపంగా రాంబాబు రాయబారపు మధు పాల్గొన్నారు.

## ఈవిఎంలదే మొదటి రౌండ్ ఫలితం

### పోస్టల్ ఓట్ల ఫలితాలకు సాయంత్రం పట్టవచ్చు



**శ్రీకాకుళం, జూన్ 3 (నిఘా న్యూస్):** ఓట్ల లెక్కింపులో ప్రప్రథమంగా ఈవీఎంల ద్వారా కౌంటింగ్ చేసిన తొలి రౌండ్ ఫలితమే ముందుగా వెలువడుతుంది. పోస్టల్‌బ్యాలెట్ ఓట్ల లెక్కింపు అరగంట ముందే ప్రారంభమౌతుందని,దీనివల్ల వాటి ఫలితాలే ముందు వస్తాయని చాలామంది అపోహలకు గురౌతున్నారు. అది నిజం కాదని ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఈవీఎంల లెక్కింపు కంటే అరగంట ముందుగా పోస్టల్‌బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభిస్తామని, అయితే వాటి లెక్కింపు చాలా సమయం పడుతుందంటున్నారు. శాసనసభ నియోజవకర్గాల పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు మధ్యాహ్న సమయం దాట వచ్చని,గుంటూరు పార్లమెంట్‌కు మాత్రం సాయంత్రం 5 నుంచి 6 గంటల మధ్య సమయం అయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియలో అనేక నియమ నిబంధనలున్నాయి. ఇవి స్థానిక సంస్థల ఎన్నికల్లో వినియోగించే బ్యాలెట్ ఓట్లు లాంటివి కావు. ఉద్యోగులు, దివ్యాంగులు, 85 ఏళ్ల వయస్సు దాటి ఇంటి వద్దనే ఓటు వేసిన వారు, అత్యవసర సేవల్లో ఉన్న వారు, సర్వీసు ఓటర్లు వేసిన ఓట్లు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు కవర్ల రూపంలో బ్యాలెట్ బాక్సులలో నిక్షిప్తమై ఉన్నాయి. కౌంటింగ్ సందర్భంగా ఈ నెల 4న ఉదయం స్ట్రాంగ్‌రూం సీలు తెరిచి హాల్‌లోకి తీసుకొస్తారు. ఏజంట్ల సమక్షంలో బాక్సులు తెరిచి కవర్లను ఓపెన్ చేయడం ప్రారంభిస్తారు. అంతకంటే ముందు రిటర్నింగ్ అధికారి పోస్టల్ బ్యాలెట్‌లు మొత్తం ఎన్ని అనేది అబర్వర్‌కు వివరిస్తారు. పెద్ద కవర్ తెరిచిన తర్వాత డిక్లరేషన్ ఫారం విడిగా ఉండాలి. అలానే ఓటు వేసిన బ్యాలెట్ పేపర్ వేరే కవర్‌లో ఉండాలి. బ్యాలెట్ పేపర్ ఉన్న కవర్ సీలు తెరిచే ముందు డిక్లరేషన్ ఫారాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తారు. డిక్లరేషన్ ఫారం లేకపోయినా, దానిపై అటెస్టింగ్ అధికారి సంతకం చేయకపోయినా, పోస్టల్ బ్యాలెట్ పేపర్ ఉన్న కవర్ సీరియల్ వేర్వేరుగా ఉన్నా బ్యాలెట్ పేపర్ నిక్షిప్తం అయి ఉన్న కవర్‌ని తెరవకుండానే తిరస్కరిస్తారు. అటెస్టింగ్ అధికారి సీలు లేకపోయినా, పేరు, హోదా లేకపోయినా తిరస్కరించడానికి వీల్లేదు. అన్ని చెక్‌లు అయిన తర్వాత పోస్టల్ బ్యాలెట్ ఉన్న కవర్‌ని ఓపెన్ చేస్తారు. అందులోనూ కొన్ని చెక్స్ చేపడతారు. ఏ అభ్యర్థి పేరు పక్కన టిక్ పెట్టకపోయినా, ఒకరి కంటే ఎక్కువ మందికి టిక్ కొట్టినా, డ్యామేజ్ అయి ఉన్నా వాటిని కూడా తిరస్కరిస్తారు. ఆ తర్వాతే ఓట్ల లెక్కింపు చేపడతారు. ఏజంట్లకు చూపించి అభ్యర్థుల బాక్సులలో వేస్తారు. ఆ తర్వాత అభ్యర్థి వారీగా వచ్చిన ఓట్లు లెక్కించి ఫలితాన్ని ప్రకటిస్తారు. ఒకవేళ ఇద్దరు అభ్యర్థుల మధ్య ఓట్ల వ్యత్యాసం తిరస్కరించిన వాటి కంటే తక్కువ ఉంటే మరోసారి లెక్కిస్తారు. ఈ తతంగం అంతా పూర్తి అయ్యే సరికి కొన్ని గంటల సమయం పడుతుంది. మరోవైపు ఈవీఎంల లెక్కింపు ఉదయం 8.30 గంటలకు ప్రారంభమౌతుంది. అవి కౌంటింగ్ టేబుల్స్ మీదకు రాగానే సీలు తెరిచి రిజల్ట్ బటన్ నొక్కుతారు. ఆ వెంటనే ఒక్కో అభ్యర్థికి ఎన్ని ఓట్లు ఆ పోలింగ్ బూత్ లో వచ్చాయనేది తెలుస్తుంది. ప్రతీ అరగంటకు ఒక రౌండ్ లెక్కింపు పూర్తి అవుతుంటుంది. ఈ నేపథ్యంలో ఫలితాల సరళి తొలుత ఈవీఎంలలో వచ్చిన ఓట్ల ద్వారానే తెలుస్తుంది. ఎప్పుడైతే పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు పూర్తి అవుతుందో అప్పుడు వాటిని తీసుకొచ్చి ఈవీఎం ఫలితాలతో కలిపి ప్రకటిస్తారు.

## అదుపుతప్పి దూసుకెళ్లిన బస్సు

**ఆదిలాబాద్,జూన్3(నిఘా న్యూస్):** ఆదిలాబాద్ జిల్లాలో ఆర్టీసీ బస్సు అదుపు తప్పి రోడ్డు కిందకు దూసుకెళ్లింది. ఈ సంఘటన జిల్లాలోని భీంపూర్ మండలంని అర్లి-ఇందూర్‌పల్లి మార్గంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎదురుగా వస్తున్న వాహనానికి దారి ఇచ్చే క్రమంలో ప్రమాదం చోటు చేసుకుంది. ఆర్టీసీ బస్సు డ్రైవర్ అప్రమత్తతో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. రోడ్డు గుంతలుగా మారడం వల్లే బస్సు అదుపు తప్పడానికి కారణమని ప్రయాణికులు తెలిపారు. కాగా, తృటిలో పెను ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# సిఎం రేవంత్ సచివాలయ ఎంట్రీ మార్పు

**హైదరాబాద్,జూన్3(నిఘా న్యూస్):** తెలంగాణ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశ ద్వారాం మారనుంది. సీఎం కాన్వాయ్ ఎంట్రీ ప్రధాన ద్వారాన్ని మార్చబోతున్నారని తెలుస్తోంది. ఇకపై సచివాలయం వెస్ట్ గేట్ (పశ్చిమ) నుంచి కాన్వాయ్‌కు ఎంట్రీ ఉండనుందని తెలుస్తోంది.. ఈస్ట్ గేట్ నుంచి సీఎం కాన్వాయ్ బయటికి వెళ్లనున్నట్లు తెలుస్తోంది. అయితే.. ఐఏఎస్, ఐపీఎస్.. ఇతర అధికారులు మాత్రం ఈస్ట్ గేటు నుంచి ఎంట్రీ ఉంటుందని తెలియవచ్చింది. తొలుత పీసీసీ అధ్యక్ష పదవి వచ్చాక వాస్తుకు తగినట్లుగా గాంధీ భవన్‌లో మార్పులు చేసిన సంగతి అందరికీ గుర్తుండే ఉంటుంది. ఇప్పటికే తెలంగాణ గీతం, చిహ్నం.. తెలంగాణ తల్లి, టీఎస్ నుంచి టీజీగా మార్చిన సంగతి తెలిసిందే. సీఎం చేస్తున్న ఈ మార్పులతో బీఆర్ఎస్ హయాంలో సీఎంగా కేసీఆర్ ఉన్నప్పుడు చేసిన మార్పులను మళ్లీ తెలంగాణ ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. సీఎం ఎవరైనా సరే ఇలా వాస్తు మార్పులు, చేర్పులు మామూలే. బీఆర్ఎస్ ఓటమి చవిచూసిన తర్వాత కూడా తెలంగాణ భవన్‌కు కేసీఆర్ మార్పులు చేసిన విషయం తెలిసిందే.

# ఐదేళ్ల నిరీక్షణకు నేటితో తెర

### ప్రజల కష్టాలకు ఇక మోక్షం మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు

**విశాఖపట్నం,జూన్3(నిఘా న్యూస్):** ఐదేళ్లుగా రాష్ట్ర ప్రజలు పడుతున్న కష్టాలకు నేటి ఫలితాలతో మోక్షం లభించబోతోందని తెదేపా నేత, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. విశాఖపట్నంలో కనకమహాలక్ష్మి అమ్మవారిని ఆయన దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో గంటా మాట్లాడారు. ఎన్నో ఏళ్ల నిరీక్షణకు ఫలితం రేపు రాబోతోంది. త్వరగా ఈ ప్రభుత్వాన్ని తరిమేయాలనే కసి ప్రజల్లో కనిపించింది. ఎగ్జిట్ పోల్ సర్వేలన్నీ ఏకపక్షంగా కూటమిదే విజయం అని చెప్పాయి. ఓటేసేందుకు ఇతర రాష్ట్రాల నుంచి కూడా బస్సులు, రైళ్లలో వచ్చారు. అత్యధిక పోలింగ్ శాతం నమోదు కావడం ప్రజల నాడికి సంకేతం. ఎగ్జిట్ పోల్స్‌కు మించి కూటమి ఘన విజయం సాధించబోతోంది. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రానికి పునర్వైభవం రాబోతోంది. విశాఖపట్నం పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ స్థానాల్లో క్లీన్ స్వీప్ చేస్తున్నాం. అల్లర్లు సృష్టించేవాళ్లెవరో ప్రజలకు తెలుసు. వైకాపా ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి రెచ్చగొట్టే వ్యాఖ్యలు సరికాదు. భీమిలితో పాటు రాష్ట్రంలోనూ గెలుపు కూటమిదే' అని గంటా ధీమా వ్యక్తం చేశారు.

# పేదలను విస్మరించిన బిఆర్ఎస్

- ఇంకా కల్లబొల్లి మాటలతో కాలక్షేపం
- కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేస్తాం
- త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు
- ప్రజల వద్దకే శ్రీనన్న కార్యక్రమంలో మంత్రి పొంగులేటి



**ఖమ్మం,జూన్3(నిఘా న్యూస్):** పేదవారిని విస్మరించిన బీఆర్ఎస్ పార్టీకి మాట్లాడే నైతిక హక్కు లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బిఆర్ఎస్ అభివృద్ధి చేస్తే తాము దానిని నాశనం చేసాం అన్న విధంగా కెసిఆర్ తదితరులు మాట్లాడుతున్నారని మంత్రి మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు సీట్లు వచ్చే పరిస్థితి లేదని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామని మంత్రి అన్నారు. ఆయన సోమవారం ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో పర్యటించిన సందర్భంగా ఈ విషయం తెలిపారు. రూ. 22.5 వేల కోట్ల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని అన్నారు. అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు పూర్తిచేస్తామన్నారు. గడచిన పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం పేదవారికి ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, కట్టినవి కూడా చేతికి ఇవ్వలేదని అన్నారు. అహంకారం, కల్లబొల్లి మాటలతో కాలాన్ని నెట్టుకొచ్చిందన్నారు. పేదలను బిఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించి.. ప్రయోజనాలు కలిగించలేదని అన్నారు. పేదవారి ప్రభుత్వం వచ్చిన తరువాత రోహిణి కార్తెలోనే వర్షాలు కురుస్తున్నాయని, అనేక కష్టాలు, నష్టాలు పడి తనను మంచి మెజారిటీతో గెలిపించారని, మీరిచ్చిన అవకాశంతోనే తాను ఈస్థాయిలో ఉన్నానని శ్రీనివాసరెడ్డి అన్నారు. నేలకొండపల్లి మండలం, కొత్త కొత్తూరులో ప్రజల వద్దకే శ్రీనన్న కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో పాలేరు నుంచి అత్యధిక మెజారిటీ రాబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆనాడు ఎన్నికల సభలో ప్రజలు అడిగిన కోరికలు నెరవేరుస్తానని మాటిచ్చానని, మీరు అడిగిన న్యాయమైన కోరికలు తీరుస్తానని మంత్రి పొంగులేటి అన్నారు. రాబోయే ఏడాది లోపే పాలేరులోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. గడిచిన పదేళ్లలో పేదవారికి ఒక్క ఇళ్లు కూడా ఇవ్వలేదని, అర్హులైన వారికి ఆసరా పెన్షన్ కూడా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేదని విమర్శించారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని స్పష్టం చేశారు. రూ. ఇరవై రెండున్నర వేల కోట్లు ఖర్చు పెట్టి ఇందిరమ్మ ఇళ్ళు కట్టిస్తామన్నారు. ప్రధాన ప్రతి పక్షం కల్లబొల్లి మాటలు మాట్లాడితుందని ఈ సందర్భంగా బీఆర్ఎస్‌పై మంత్రి పొంగులేటి నిప్పులు చెరిగారు.

# కర్నాటక నుంచి భారీగా మద్యం తరలింపు

### మద్యంతో పాటు మారణాయుధాలు స్వాధీనం

**చంద్రగిరి,జూన్3(నిఘా న్యూస్):** కర్ణాటక రాష్ట్రం నుండి టెంపో ట్రావెలర్ వాహనంలో కర్ణాటక మద్యాన్ని తిరుపతికి తరలిస్తుండగా పట్టుబడింది. సోమవారం చంద్రగిరి సీఐ ఎం రామయ్య ఆధ్వర్యంలో చంద్రగిరి జాతీయ రహదారి వద్ద చంద్రగిరి పోలీసులు వాహనాల తనిఖీల్లో భాగంగా తనిఖీలు చేస్తుండగా కర్ణాటక భారీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ వాహనంలో మరణాయుధాలు ఉన్నట్లు స్థానికులు అంటున్నారు. దీంతో మద్యం, మరణ ఆయుధాలు ఎవరు తీసుకురమ్మంటే తీసుకొచ్చారు..? ఎందుకోసం తీసుకొచ్చారు..? ఎక్కడికి తరలిస్తున్నారు..? అనే కోణంలో చంద్రగిరి పోలీసులు విచారణ చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ తిరుపతిలో మంగళవారం జరిగే ఓట్ల లెక్కింపు సందర్భంగా హింసాత్మక దాడులు చేపట్టేందుకు కుట్రలో భాగంగానే ఈ తరలింపులు జరుగుతున్నాయని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రెండు మూడు రోజులకు ముందుగానే భారీగా తిరుపతికి కర్ణాటక మద్యం, తరలించారేమోనని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై తిరుపతి జిల్లా పోలీసులు ఇంకా పటిష్ట భద్రత ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుకుంటున్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఓట్లు లెక్కింపు కేంద్రం వద్ద, చంద్రగిరి నియోజకవర్గంలో హింసాత్మక ఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినప్పటికీ.. ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం పోలీసులకు చాలెంజ్గా మారింది. పూర్తి వివరాలను చంద్రగిరి పోలీసులు మీడియా సమావేశం ద్వారా వెల్లడించనున్నట్లు సిఐ రామయ్య తెలిపారు.

# భారత ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఆసక్తి

### ప్రత్యేకంగా కవరేజ్ చేస్తున్న అంతర్జాతీయ మీడియా




**న్యూఢిల్లీ,జూన్3(నిఘా న్యూస్):** భారత ఎన్నికల ప్రక్రియల ప్రధాన ఘట్టమైన ఓట్ల లెక్కింపుపై ఇప్పుడు అంతా ఆసక్తిగా గమనిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా 60కిపైగా దేశాల్లో ఈ ఏడాది ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారత్‌లో జరుగుతున్న సార్వత్రిక సంగ్రామం పరిణామాలనూ యావత్ ప్రపంచం ఆసక్తిగా పరిశీలిస్తోంది. సాధారణంగా ఇక్కడి వ్యవహారాలపై అంత ప్రాధాన్యమివ్వని పాశ్చాత్య మీడియా..తాజా ఎన్నికలకు మాత్రం ప్రత్యేకంగా కవరేజీ ఇవ్వడం గమనార్హం. ఇండో- పసిఫిక్‌లో దిల్లీ కీలకం కావడం, ప్రపంచ ఆర్థిక శక్తిగా రూపాంతరం చెందుతుండటం, అంతర్జాతీయ వేదికలపై తన వాదనలు భారత్ బలంగా వినిపించడం వంటివి ప్రపంచ మీడియా దృష్టిని ఆకర్షించాయి.

దీంతో ఎన్నికల కసరత్తు మొదలు.. ప్రధాన పార్టీల ప్రచారాల తీరు, స్థానిక సమస్యలను ప్రస్తావిస్తూ సీఎన్ఎన్ మొదలు బీబీసీ, ఫ్రాన్స్24, అల్‌జజీరా, గ్లోబల్ టైమ్స్ వంటి అగ్రశ్రేణి మీడియా సంస్థలు పోటాపోటీగా విస్తృత స్థాయిలో కథనాలు ప్రచురించాయి. తుది ఫలితాల కోసం ఇప్పుడు ప్రపంచ దేశాలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నాయి. సార్వత్రిక సమరంలో దాదాపు 96కోట్ల మంది ఓటర్లు పాల్గొననున్నారని.. ఇది అమెరికా,ఈయూ జనాభా కంటే ఎక్కువని పేర్కొంటూ సీఎన్ఎన్ ఏప్రిల్‌లోనే కథనాలు మొదలుపెట్టింది.

నిరుద్యోగం, సంక్షేమం, మౌలిక సదుపాయాల వంటి సమస్యలను ప్రస్తావించింది. ఆర్థిక వృద్ధిలో దూసుకుపోతున్నప్పటికీ.. అసమానతలూ పెరిగాయని పేర్కొంది. కన్యాకుమారిలోని వివేకానంద స్మారకం వద్ద ప్రధాని మోదీ ధ్యానం చేయడాన్ని ప్రత్యేక స్టోరీగా మలిచింది. లోక్‌సభ ఎన్నికలు భారత్‌కే కాకుండా ప్రపంచానికీ కీలకమని 'బీబీసీ' తన కథనాల్లో పలు మార్లు పేర్కొంది. ప్రపంచంలోనే అతిపెద్ద వినియోగదారుగా ఉన్న భారత్‌తో కలిసి పనిచేయాలని ప్రపంచ దేశాలు కోరుకుంటున్నట్లు పేర్కొంది. అరెస్టులు, ఆరోపణలు, కృత్రిమ మేధ ప్రభావాలు, ప్రచారం తీరుపై బ్రిటిష్ మీడియా అనేక కథనాలు ఇచ్చింది. మోదీ పాపులరిటీ వెనక అమిత్ షా నిశ్శబ్ద వ్యూహాలు.. సంక్షేమ పథకాలు, భారత ఆర్థిక వ్యవస్థ మంచీచెడులు, ఓటర్లపై ఇన్‌ఫ్లుయెన్సర్ల ప్రభావం వంటి కథనాలకు ప్రాధాన్యం ఇచ్చింది. మహిళలు దేశ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చారని 'ది గార్డియన్' పేర్కొంది. భారీ స్థాయిలో ఎన్నికల కసరత్తుతోపాటు నిర్వహణ పక్రియలో సవాళ్లపై 'వాషింగ్టన్ పోస్టు' వరుస కథనాలను ప్రచురించింది.

ఆ తర్వాత పొలిటికల్ యాడ్స్‌పైనా స్టోరీలు ఇచ్చింది. దేశంలో మహిళలు, యువత సంప్రదాయవాదులు కారని.. వారు ఈసారి ఎటువైపు మొగ్గుచూపనున్నారనే కోణంలోనూ వార్తలు రాసింది. భారత్‌తోపాటు ఐరోపా ఎన్నికల సమయంలో సోషల్ మీడియాలో డీప్‌ఫేక్ ఫొటోల వ్యాప్తిపైనా కథనాలు ఇచ్చింది. మోదీ నేతృత్వంలోని కమలదళానికి పశ్చిమ బెంగాల్‌లో లభిస్తోన్న ఆదరణను విశ్లేషించింది. మోదీ బలాలు, విపక్షాల నుంచి అధికార పార్టీకి ఎదురవుతోన్న సవాళ్లు, ఉచితంగా ఆహార ధాన్యాల పంపిణీపై ప్రజల్లో అభిప్రాయం, ఎగ్జిట్ పోల్స్ వంటి వరుస కథనాలను 'న్యూయార్క్ టైమ్స్' కవర్ చేసింది.సరిహద్దు వివాదాలు కొనసాగుతోన్న వేళ.. భారత్‌లో ఎన్నికలపై చైనా మీడియా ప్రధానంగా దృష్టి సారించింది. ప్రచారంలో బీజింగ్‌పై వ్యతిరేక ప్రకటనలకు దూరంగా ఉండాలంటూ హితవు పలికింది. భారత్ తమ పెట్టుబడులకు ప్రధాన గమ్యస్థానం అంటూనే.. పొరుగు దేశ చర్యలు తమ సంస్థలను అసంతృప్తికి గురిచేశాయని పేర్కొంది. ప్రధాని మోదీ ఇటీవల అరుణాచల్‌లో పర్యటించడాన్ని తప్పుపట్టింది. దాన్ని ఎప్పటికీ భారత్ భూభాగంగా గుర్తించబోమని పాత పాటను పాడింది. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు అధికార పక్షం అటువంటి చర్యలకు దిగుతోందని విమర్శించింది. లోక్‌సభ ఎన్నికల వేళ పాకిస్థాన్ నేతల వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. భారత ఎన్నికలపై పాశ్చాత్య మీడియా నెగెటివ్ కవరేజీని విదేశాంగ మంత్రి జైశంకర్ తిప్పికొట్టారు. భారత్‌పై తమ ప్రభావం చూపాలని వారు అనుకుంటున్నారని, అది కొత్తేమీ కాదని మండిపడ్డారు. ఇలా సార్వత్రిక ఎన్నికలు కొనసాగిన సమయంలో అంతర్జాతీయ మీడియా దృష్టి మొత్తం భారత్‌పైనా కొనసాగింది.

# కౌంటింగ్ అల్లర్లపై అప్రమత్తంగా ఉండాలి

- సజ్జల, పేర్ని నాని కదలికలపై డీజీపీ నిఘా పెట్టాలి
- రికార్డుస్థాయిలో జగన్ అప్పులు
- అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనుడు
- టిడిపి నేత వర్ల రామయ్య విమర్శలు

**అమరావతి,జూన్3(నిఘా న్యూస్):** ఇప్పటివరకు ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకుని తిరుగుతున్న జగన్.. ఇకపై కోర్టుకు హాజరుకాకుండా తప్పించుకోలేరని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు. సజ్జల, పేర్ని నాని కదలికలు, వారి ఫోన్లపై డీజీపీ నిఘా పెట్టాలని వర్ల రామయ్య కోరారు. జూన్ 4న కౌంటింగ్ సక్రమంగా జరగకుండా అల్లర్లు సృష్టించాలని వారిద్దరు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అల్లర్లకు తాడేపల్లిలో ఏ ప్రణాళికలు రచిస్తున్నారో తెలియదని, పోలీసులు దీనిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. సీతారామాంజనేయులు, కొల్లి రఘురామిరెడ్డి, మాజీ డీజీపీ కొల్లి రాజేంద్రనాథ్ రెడ్డిల కదలికలపైనా ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీ నిఘాపెట్టాలని డిమాండ్ చేశారు. ఎన్నికల నోఫికేషన్ తర్వాతే సీఎం జగన్ రానున్న రూ.4వేల కోట్లతో కలిపి దాదాపు రూ.25వేల కోట్ల అప్పులు చేశారని సీఎం జగన్ మోహన్ రెడ్డిపై టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య సంచలన ఆరోపణలు చేశారు. 66సంవత్సరాల రాష్ట్ర చరిత్రలో 18మంది సీఎంలు రూ.3,62,375 కోట్ల అప్పు చేస్తే జగన్ రెడ్డి ఒక్కడే ఐదేళ్ల పాలనలో రూ.8లక్షల కోట్ల అప్పులు చేసి రికార్డు సృష్టించారని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని జగన్ "అప్పుల ఆంధ్రప్రదేశ్‘గా మార్చేశారని మండిపడ్డారు. బినామీ, ఇష్టమైన కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించడానికి, కమిషన్లకు కక్కుర్తిపడే పరిమితికి మించి అప్పులు చేశారని వర్ల రామయ్య ఆరోపించారు. ఎన్నికల నోఫికేషన్ తర్వాత కూడా దాదాపు రూ.25వేల కోట్ల అప్పులు చేశారని, దీంతో జూన్ 1 నాటికి కేంద్ర ప్రభుత్వ ఎఫ్ఆర్బీఎమ్ పరిమితి దాటిపోయింద న్నారు. ఎన్నికల ప్రకటన తర్వాత తెచ్చిన రూ.21వేల కోట్ల ఎవరికి ఇచ్చారో సీఎం జగన్ శ్వేతపత్రం విడుదల చేయగలరా?, ఆ ధైర్యం మీకు ఉందా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. నచ్చిన కాంట్రాక్టర్లకు చెల్లించి కమిషన్లు దండుకునేందుకే విపరీతంగా అప్పులు చేశారని ధ్వజమెత్తారు. మంగళవారం ఉదయం 10గంటల కల్లా ఎవరి ప్రభుత్వం(టీడీపీ ప్రభుత్వం) వస్తుందో తెలిసిపోతుందని, అప్పుగా రానున్న రూ.4వేల కోట్లు ప్రజా సంక్షేమానికి ఎలా ఖర్చు పెట్టాలో ఆ ప్రభుత్వం చూసుకుంటుందన్నారు. నాలుగు వేల కోట్లలో ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టడానికి వీల్లేదని.. కాంట్రాక్టర్లకు చెల్లి?స్తే సీఎస్ జవహర్ రెడ్డే బాధ్యుడు అవుతారన్నారు. భూవివాదాలు సహా పలు ఆరోపణలు ఎదుర్కొంటున్న జవహర్ రెడ్డికి సీఎస్‌గా కొనసాగే నైతిక హక్కు లేదన్నారు. మంగళవారం ఉదయం 10.30కల్లా ఆయన తన పదవి నుంచి స్వచ్ఛందంగా తప్పుకోవడం మేలని సలహా ఇచ్చారు. ఇంత చెప్పినా మీరు నిధులను కాంట్రాక్టర్లకు చెల్లిస్తే కమిషన్ల కోసం ఇచ్చినట్లు భావిస్తామన్నారు. చంద్రబాబు ప్రతి శుక్రవారం ప్రజాదర్బార్ పెట్టి సమస్యలు పరిష్కరిస్తే.. మీరు ప్రతి శుక్రవారం కోర్టుకు వెళ్తారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# కంట్రాక్టర్ల కోసం జగన్ అప్పులు

### 4వేల కోట్లపై ఆంక్షలు విధించాలి

### కేంద్ర ఎన్నికల సంఘానికి అచ్చన్న లేఖ

**అమరావతి,జూన్3(నిఘా న్యూస్):** తమ అనుంగ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించేందుకు ఇష్టానుసారం అప్పులు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందంటూ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు కేంద్ర ఎన్నికల సంఘంనకు లేఖ రాశారు. ఈ మేరకు ఆయన లేఖను విడుదల చేశారు. అప్పులపై కేంద్ర ప్రభుత్వం విధించిన ఎఫ్ఆర్బీఎం పరిమితిని రాష్ట్ర ప్రభుత్వం జూన్ 1వ తేదీకే దాటివేసిందని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది చేసిన అప్పుల్లో ఎక్కువ శాతం అప్పులు ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాతే చేశారని తెలిపారు. చేసిన అప్పులను బినామీ కాంట్రాక్టర్లకు, కంపెనీలకు బిల్లుల రూపంలో చెల్లించి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించారు. ఆర్.బి.ఐ ప్రకటన ఆధారంగా ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.4,000 కోట్ల అప్పులకు దరఖాస్తు చేసిందని పేర్కొన్నారు. ముందు బిల్లులు ముందే చెల్లించాలన్న సిఎఫ్ఎంఎస్ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇప్పుడు తెస్తున్న రూ.4 వేల కోట్లు అప్పులు సైతం కాంట్రాక్టర్లకు చెల్లించాలని చూస్తున్నారని తెలిపారు. జూన్ 4న ఎన్నికల ఫలితాల రానున్న నేపద్యంలో అధికారం కోల్పోతున్న ప్రభుత్వం ఇంత పెద్ద మొత్తంలో అప్పులు చేయడం రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు. కేంద్ర ఎన్నికల సంఘం జోక్యం చేసుకుని ఎన్నికల ఫలితాలు విడుదలయ్యే వరకు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఎటువంటి అప్పులు, చెల్లింపులు చేయకుండా అడ్డుకోవాలని ఆయన కోరారు. ఇష్టానుసారం అప్పులు చేసేందుకు సహకరిస్తూ.. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న అధికారులపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని అచ్చెన్న డిమాండ్ చేశారు.

# ఎన్టీఆర్ భవన్‌కు చంద్రబాబు రాక

- సిఎం ..సిఎం అంటూ కార్యకర్తల నినాదాలు
- శక్తిని రేపటివరకు దాచుకుందామని సూచన
- ట్విట్టర్‌లో సైకిల్‌పై ఉన్న ఫోటో షేర్



**అమరావతి,జూన్3(నిఘా న్యూస్):** తెదేపా అధినేత చంద్రబాబు రాకతో మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో సందడి నెలకొంది. పోలింగ్ ముగిశాక తొలిసారి పార్టీ కార్యాలయానికి చేరుకున్న ఆయనకు నేతలు ఘన స్వాగతం పలికారు. ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఒక్కసారిగా సీఎం సీఎం నినాదాలతో ఎన్టీఆర్ భవన్ మార్మోగిపోయింది. సంబరాలు రేపు చేసుకుందామని.. శక్తిని అప్పుడే ఖర్చు చేసుకోవద్దంటూ శ్రేణులతో చంద్రబాబు చమత్కరించారు. ఈ సందర్భంగా పార్టీ బ్యాకాఫీస్‌లో పనిచేసిన నేతలను చంద్రబాబు అభినందించారు. సైకిల్ దినోత్సవం సందర్భంగా తెదేపా అధినేత చంద్రబాబు ట్విటర్‌లో తాను సైకిల్ తొక్కుతున్న ఫొటోను పంచుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. తెదేపా గుర్తు కూడా సైకిల్ కావడంతో.. సైక్లింగ్ వ్యక్తులకు, సమాజానికి మంచిదని అన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన చంద్రబాబుకు పోలీసులు గౌరవ వందనం పలికారు. 'జై చంద్రబాబు.. సీఎం చంద్రబాబు' అంటూ పెద్ద ఎత్తున టీడీపీ శ్రేణులు నినాదాలు చేశారు. సందర్శకులు, పార్టీ నేతలు, కార్యకర్తలతో టీడీపీ కేంద్ర కార్యాలయం సందడి వాతావరణంగా మారింది. ఈ సందర్భంగా పార్టీ బ్యాకాఫీస్‌లో పనిచేసిన నేతలను చంద్రబాబు అభినందించారు. ఎన్నికల్లో తన పర్యటనలు కోఆర్డినేట్ చేసిన బృంద సభ్యులను అభినందించారు. ప్రచారంలో భాగంగా రోజుకు 3 నుంచి 5 కార్యక్రమాల్లో చంద్రబాబు పాల్గొనేలా ఈ బృందం సమన్వయం చేసింది. బాగా కష్టపడి పని చేశారంటూ బృంద సభ్యులను తన నివాసంలో చంద్రబాబు అభినందించారు. ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబు ట్విటర్‌లో తాను సైకిల్ తొక్కుతున్న ఫొటోను పంచుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ గుర్తు కూడా సైకిల్ కావడంతో.. సైక్లింగ్ వ్యక్తులకు, సమాజానికి మంచిదని తెలిపారు. ఎన్నికల కౌంటింగ్‌కు మరికొన్ని గంటల సమయం మాత్రమే ఉండటంతో నేతలు అలర్ట్ అయ్యారు. ఈ నేపథ్యంలో టీడీపీ కీలక నేతలకు పలు సూచనలు, సలహాలు చంద్రబాబు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. అభ్యర్థులతో పాటు ఏజెంట్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్ధేశర చేయనున్నట్లు తెలుస్తోంది. ఇక ఏపీలో ఎన్డీయే కూటమిదే విజయమని మెజార్టీ ఎగ్జిట్ పోల్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో కూటమి నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే పోస్టల్ బ్యాలెట్ విషయంలో వైసీపీ చేస్తున్న రాద్ధాంతం అంతా ఇంతా కాదు. ఆ విషయంలో టీడీపీ పలు జాగ్రత్తలు తీసుకుంటుంది.

# తొలిఫలితం నరసాపురం, కొవ్వూరు

### 13 రౌండ్ల కారణంగా త్వరగా ఫలితం




**అమరావతి,జూన్3(నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల ఓట్లతోపాటు.. అసెంబ్లీ ఎన్నికల ఓట్లను సైతం మంగళవారం లెక్కించనున్నారు. అందుకోసం ఎన్నికల సంఘం పటిష్టమైన చర్యలు చేపట్టింది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని నరసాపురం, కోవ్వూరు అసెంబ్లీ స్థానాలు ప్రకటన వెలువడనుంది. ఉదయం 8.00 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుంది. అందులోభాగంగా తొలుత పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించనున్నారు. అనంతరం 8.30 గంటలకు ఈవీఎంల కౌంటింగ్ ప్రారంభించనున్నారు. అయితే రాష్ట్రంలోని మొత్తం 175 అసెంబ్లీ స్థానాల నుంచి 2,387 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. అలాగే 25 లోక్‌సభ స్థానాల నుంచి 454 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఇక తిరుపతి అసెంబ్లీ స్థానం నుంచి అత్యధికంగా 46 మంది అభ్యర్థులు బరిలో నిలువగా.. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలోని చోడవరం అసెంబ్లీ స్థానం నుంచి కేవలం ఆరుగురు అభ్యర్థులు మాత్రమే పోటీ చేస్తున్నారు. విశాఖ లోక్‌సభ స్థానం నుంచి మొత్తం 33 మంది అభ్యర్థులు బరిలో దిగితే.. రాజమండ్రి లోక్‌సభ స్థానం నుంచి కనిష్టంగా 12 మంది అభ్యర్థులు పోటికి దిగారు. అయితే తొలి ఫలితాలుగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని నరసాపురం, కోవ్వూరు అసెంబ్లీ స్థానాలు ప్రకటన వెలువడనుంది. ఈ రెండు అసెంబ్లీ స్థానాల్లో 13 రౌండ్ల కౌంటింగ్‌తో ఫలితం వెల్లడికానుంది. అలాగే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని రంప చోడవరం, ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని చంద్రగిరి నియోజకవర్గాల్లో తుది ఫలితంగా వెలువడనుంది. ఈ రెండు నియోజకవర్గాల్లో 29 రౌండ్ల కౌంటింగ్‌తో తుది ఫలితంగా వెలువడనుంది. ఇక భీమిలి, పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గాల్లో 26 రౌండ్ల కౌంటింగ్ జరగనుంది. దాంతో రాత్రి 9 గంటల లోపు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల తుది ఫలితాలు వెల్లడయ్యేలా చర్యలు చేపట్టినట్లు ఈసీ వెల్లడించింది.

# అమూల్ పాలధరలు పెంపు

### లీటర్‌కు 2లు పెంచుతూ ఉత్తర్వులు




**అహ్మదాబాద్,జూన్3(నిఘా న్యూస్):** గుజరాత్‌కు చెందిన పాల కంపెనీ అమూల్ మరోసారి ధరలు పెంచింది. అన్ని రకాల ఉత్పత్తులపై రూ.2 మేర ధరలు పెంచినట్లు 'అమూల్' బ్రాండ్‌తో డెయిరీ ఉత్పత్తులను విక్రయిస్తున్న గుజరాత్ కో-ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ ప్రకటించింది. పెరిగిన ధరలు దేశవ్యాప్తంగా సోమవారం ఉదయం నుంచే అమల్లోకి వచ్చాయని తెలిపింది. దేశంలో మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తుందన్న వార్తల నేపథ్యంలో అమూల్ ధరలు పెరగడం గమనార్హం. చివరిసారి అమూల్ 2023 ఫిబ్రవరిలో ధరలను సవరించింది. అప్పుడు కూడా గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో డిసెంబర్ 2022లో కమలం పార్టీ విజయం సాధించిన తర్వాత ధరలను పెంచింది. పాల ఉత్పత్తి, నిర్వహణ వ్యయాలు పెరిగిన కారణంగానే ధరల్ని సవరించాల్సి వస్తోందని జీసీఎంఎంఎఫ్ తెలిపింది. తమ అనుబంధ పాల సంఘాలు రైతులకిచ్చే పరిహారాన్ని గత ఏడాది వ్యవధిలో 6-8 శాతం పెంచినట్లు పేర్కొంది. తాజా పెంపు వల్ల వారికి మరింత మెరుగైన ధర కట్టిచ్చేందుకు అవకాశం లభిస్తుందని వివరించింది. తద్వారా అధిక పాల ఉత్పత్తిని ప్రోత్సహించినట్లవుతుందని అభిప్రాయపడింది. తాజా పెంపుతో అమూల్ బర్రె పాల ధర లీటరుకు రూ.73కి చేరుకుంది. అర్ధ లీటర్ రూ.27గా అయింది. రూ.66గా ఉన్న అమూల్ గోల్డ్ ధర రూ.68కి, అమూల్ శక్తి రూ.60కి చేరాయి. అమూల్ తాజా పాల ధర లీటర్ రూ.56కు పెరగగా, అర్ధ లీటర్ రూ.28కి చేరింది. ఇక అమూల్ గోల్డ్ అర్ధ లీటర్ రూ.34, అమూల్ శక్తి అర్ధ లీటర్ రూ.30గా అయ్యాయి. గతంలో అమూల్ పాల ధరలు పెరగడంతో ఇతర కంపెనీలు కూడా పెంచాయి. ఇప్పుడు కూడా ఇతర కంపెనీలు ఈ గుజరాతీ కంపెనీని ఫాలో అయితే వినియోగదారులపై మరింత భారం పడనుంది.

# మణుగూరులో 477 కిలోల గంజాయి స్వాధీనం

**మణుగూరు, జూన్ 3(నిఘా న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో 477 కిలోల గంజాయిని పోలీసులు సోమవారం పట్టుకున్నారు. మామిడి కాయల బస్తాల్లో దాచి తరలిస్తుండగా తనిఖీలు చేపట్టి స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.1.19 కోట్లు ఉంటుందని తెలిపారు. గంజాయిని ఆంధ్రాలోని డొంకరాయి నుంచి తెలంగాణలోని జహీరాబాద్‌కు తరలిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. గంజాయి తరలిస్తున్న చెరుకుపల్లి శ్రీకాంత్, అర్జున్, సునీల్ కుమార్, నాగరాజు, సృజన్‌లను అదుపులోకి తీసుకున్నారు. గంజాయిని తరలిస్తున్నారనే సమాచారం మేరకు పోలీసులు విస్తృతంగా సోదాలు నిర్వహించారు. ఏపీ నుంచి తెలంగాణలోని జహీరాబాద్‌కు ఓ ట్రాలీలో తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు 1.19 కోట్లు ఉంటుందని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## చిన్నారులను.. బలి తీసుకున్న

# జిహెచ్ఎంసి

- బాబుల్ రెడ్డి నగర్ లో పాత గోడ కూలి ఇద్దరి మృతి
- మరో ముగ్గురు చిన్నారులకు తీవ్ర గాయాలు
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎసిపి, ఇన్స్పెక్టర్
- జిహెచ్ఎంసికి మా ఉసురు తగులుతుందని తల్లిదండ్రుల శాపనార్థాలు
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్





ప్రమాదంలో గాయపడిన చిన్నారులు



మృతదేహాలను ఉస్మానియా మార్చురీకి తరలిస్తున్న పోలీసులు

**రాజేంద్రనగర్, జూన్ 3(నిఘా న్యూస్):** గత రాత్రి కురిసిన వర్షానికి నాని పోయి ఓ పాత గోడ కూలి పోవడంతో ఇద్దరు చిన్నారులు అక్కడికక్కడే మృతి చెందగా మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ హృదయ విషాదకర సంఘటన మైలార్దేవపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్‌లో చోటుచేసుకుంది. పోలీసులు, తెలిపిన వివరాల ప్రకారం. బీహార్ రాష్ట్రానికి చెందిన నజీమ్ అనే వ్యక్తి తన కుటుంబ సభ్యులతో కలిసి నగరానికి వచ్చి మైల్లార్దేవపల్లి డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ లో నివాసం ఉంటూ పక్కనే ఉన్న ప్లాస్టిక్ పరిశ్రమలో కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.ఈ నేపథ్యంలో సోమవారం పక్కనే ఓ చెట్టు కింద ఆడుకుంటున్న సమయంలో పురాతనమైన ప్రహరీ గోడ కూలి చిన్నారులు నూర్జహాన్ (10) అఫ్రియా పర్వీన్ (5) అక్కడికక్కడే మృతి చెందగా మరో ముగ్గురు ఎండి అలీ (9) అనబియా నజీం కథూన్ (4) అఫ్రిది (3)లకు తీవ్ర గాయాలు అవడంతో చికిత్స నిమిత్తం స్థానికంగా ఉన్న ఆసుపత్రికి తరలించారు. ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి గోడకూలి ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు అన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్టు వెల్లడించారు.



మృతి చెందిన చిన్నారి (ఫైల్)

### బల్దియా అధికారులదే పూర్తి బాధ్యత

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శిథిలావస్థలోకి చేరిన పురాతనమైన ఇళ్లను తొలగించి వారికి పునరావాస కేంద్రాన్ని కల్పించాలని కౌన్సిల్ సమావేశంలో పలుమార్లు మేయర్ దృష్టికి తీసుకెళ్లి వివరించిన పెడ చెవిన పెట్టారని ఈ ఘటన తీవ్రంగా తనను కలచి వేసిందని ఈ ఘటనకు బల్దియా అధికారులే పూర్తి బాధ్యత వహించాలని కార్పొరేటర్ అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం బాధ్యులను ఆదుకొని నష్టపరిహారాన్ని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.



మృతి చెందిన చిన్నారి (ఫైల్)

### ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు : సర్కిల్ ఉప కమిషనర్ రవికుమార్

రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని సర్కిల్ ఉప కమిషనర్ రవికుమార్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఘటన స్థలాన్ని ఆయన మున్సిపల్ అధికారులు సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. సర్కిల్ పరిధిలో ఎక్కడైనా పురాతమైన నివాసయోగాలు ఉంటే వాటిని తక్షణమే తొలగించేందుకు కార్యచరణ రూపొందించి ముందుకు వెళతామని అన్నారు. అలాగే వర్షాకాలం నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు జలమయం అవకుండా అలాగే ప్రధాన రహదారులపై వర్షపు నీరు నిలవకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని మాన్సూన్ టీం అందుబాటులో ఉంటుందన్నారు. ఎక్కడైనా శిథిలావస్థకు చేరిన నివాసయోగాలు ఉంటే తమ దృష్టికి వెంటనే తీసుకురావాలని ఆయన ప్రజలను కోరారు.

## బోడుప్పల్ లో... కోట్లాది రూపాయలతో

# ఉడాయించిన కేటుగాడు

- కాలనీ వాసుల వద్దనే వసూలు చేసిన భాశేట్టి నాగరాజు
- మేడిపల్లి పోలీసుల నిర్లక్ష్యంపై ఏసీపీకి ఫిర్యాదు
- మోసగాడి ఇంటి ముందు బాధితుల ధర్నా



**బోడుప్పల్, జూన్ 3 (నిఘా న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాఘవేంద్ర నగర్ కాలనీలో అధిక వడ్డీ ఆశ చూపి సుమారు 50 కోట్లు వసూలు చేసి బాధితులకు టోకరా వేసిన ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. తమతో తీసుకున్న డబ్బు తిరిగి చెల్లించాలని నిందితుని ఇంటివద్ద బాధితులు అందోళనకు దిగారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం పది రూపాయల వడ్డీ ఆశ చూపి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్, రాఘవేంద్ర నగర్ కాలనీలోని చుట్టూ ప్రక్కల కాలనీ వాసుల వద్ద సుమారు రూ.50 కోట్లు భాశేట్టి నాగరాజ్ వసూలు చేసారని తెలిపారు. ఒక్కొక్క వ్యక్తి వద్ద సుమారు రూ.5 లక్షల నుండి రూ.20 లక్షల పైన వసూలు చేసినట్లు తెలిపారు. కొందరి నుండి క్రిడిట్ కార్డ్‌లు తీసుకుని అందులో నుండి డబ్బులు తీసుకొని తీరా ఇవ్వాలని అడిగినందుకు మూడు నెలలుగా అందుబాటులో లేదని పేర్కొన్నారు. మూడు నెలల ముందే మేడిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని మూడు నెలలుగా బాధితుల డబ్బుల సమస్య కొలిక్కి రాకపోవడంతో నాగరాజు ఇంటి ముందు ఆందోళనకు దిగామని తెలిపారు. నాగరాజు తమకు కనబడకుండా తప్పించుకు తిరుగుతున్నాడని, వెంటనే తమకు ఇవ్వవలసిన డబ్బు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. స్నేహం ముసుగులో తాను తన భార్యతో కలిసి తనతో రూ.3 లక్షల నగదు, రూ.7 లక్షలు క్రెడిట్ కార్డు నుండి మొత్తం రూ.10 లక్షలు తీసుకుని 3 నెలలు వడ్డీ చెల్లించాడు. ఇప్పటి వరకు తిరిగి చెల్లించడం లేదు. క్రెడిట్ కార్డు కంపెనీ వాళ్ళు డబ్బు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని, తనలా కాలనీలో చాలా మంది దగ్గర ఇలానే తీసుకుని తిరిగి ఇవ్వడం లేదు. తెలిసి అందరం కలిసి మేడిపల్లి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశామన్నారు. పోలీసులు పట్టించుకోకపోతే ఉప్పల్ ఏసీపీకి ఫిర్యాదు చేశాం. తమ డబ్బులు తమకు ఇప్పించేలా వెంటనే పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని బాధితులు కోరుతున్నారు.

## మావోయిస్టులు మందు పాతరకు

# అమాయకుడు బలి



**వాజేడు, జూన్ 3 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రం కొంగాల సమీపంలో గల గుట్టలలో మావోయిస్టులు అమర్చిన మందు పాదర పేలి ఇల్లందుల యేసు అనే వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే సోమవారం ఉదయం ఐదుగురు వ్యక్తులు అటవీ చెరుకు కోసం గుట్టలపై వెళుతుండగా యేసు అనే వ్యక్తి కాలు మందు పాతరపై పడడంతో అది పేలి ఆ వ్యక్తి అక్కడికక్కడేమరణించారు.

పేలుడు శబ్దం రావడంతో మిగతా నలుగురు వ్యక్తులు భయంతో పక్కకు పరుగులు తీశారు. అనంతరం చనిపోయిన వ్యక్తి సమాచారం స్థానిక పోలీసులకు అందించారు. దానితో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని చనిపోయిన వ్యక్తి డెడ్ బాడీని ఏటూరు నాగారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాగా ఏఎస్ పి. అక్కడికి చేరుకొని రోదిస్తున్న కుటుంబ సభ్యులను ఓదార్చి మృతిని కుటుంబానికి ప్రభుత్వం తరఫున అన్ని విధాల సాయ సహకారాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇస్తూ దహన సంస్కారాల కోసం కొంతమేర డబ్బులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారంరం ఎస్ఐ. గుర్రం కృష్ణ ప్రసాద్. వాజేడు మండలం ఎస్సై వెంకటేశ్వర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బచ్చోడు పంచాయతీలో..

# ఎగరని జాతీయ జెండా

- రాష్ట్ర అవతరణ వేడుకలకు దూరమైన పంచాయతీ ప్రజలు
- విధులకు హాజరు కాని పంచాయితీ కార్యదర్శి
- చర్యల కోసం ఉద్యమకారుల ఫోరం డిమాండ్




**పాలేరు, జూన్ 2 (నిఘా న్యూస్):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు తెలంగాణ వ్యాప్తంగా వైభవంగా జరుగుతుంటే తిరుమలాయ పాలెం మండలంలో మాత్రం అందుకు భిన్నంగా ఉన్నాయి. మండలంలోని బచ్చోడు తండా గ్రామ పంచాయితిలో కార్యదర్శి ప్రసన్న కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించడంలో అలసత్వం వహించారు. జూన్ రెండో తారీఖు ఆదివారం జాతీయ జెండాను ఆవిష్కరించకుండా విధులకు దుమ్మా కొట్టారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ఎందరో అమరవీరుల బలిదానాల ప్రాణ త్యాగాలు, ఉద్యమకారుల పోరాట ఫలితంగా సాధించుకున్న తెలంగాణలో జాతీయ జెండాను ఎగర వేయక పోవడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాగా పంచాయితీ కార్యదర్శి విధులకు గైర్హాజరవుతున్న విషయంపై కనీసం ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వకపోవడం గమనార్హం. ఇదిలా ఉండగా జాతీయ జెండాను ఎగుర వేసేందుకు ప్రత్యేక అధికారి సైతం చొరవ చూపకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది.

### ఎంపిడిఓ శేషాద్రి వివరణ..

తెలంగాణ రాష్ట్ర అవిర్భావం దినోత్సవం నాడు బచ్చోడు తండా పంచాయితి కార్యదర్శి ప్రసన్న కుమార్ జాతీయ జెండాను ఎగురవేయక పోవడంపై స్థానిక ఎంపీడీఓ శేషాద్రిని వివరణ కోరగా ఈ విషయం తనకు తెలియదు అన్నారు. కనీసం పంచాయితీ కార్యదర్శి పేరు, ప్రత్యేక అధికారి పేరు కూడా ఆయనకు తెలియక పోవడం విస్మయానికి గురిచేస్తోంది. ఈ సంఘటనపై ప్రత్యేక విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా జాతీయ జెండాను ఎగుర వేయకపోవడం పై ఉద్యమ కారుల ఫోరం పాలేరు నియోజకవర్గ నాయకులు మెట్టు చంటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## బాలపురస్కార్ దరఖాస్తులకు ఆహ్వానం

### ఐదు నుండి 18 సంవత్సరాల వయసు వారు అర్హులు
### రాజన్న సిరిసిల్ల జిల్లా సంక్షేమ అధికారి

**ముస్తాబాద్/ సిరిసిల్ల, జూన్ 3(నిఘా న్యూస్):** రాజన్నసిరిసిల్ల జిల్లాలోని ప్రతిభావంతులైన పిల్లలను సత్కరించేందుకు భారత ప్రభుత్వం బాలబాలికలకు ప్రధానమంత్రి రాష్ట్రీయ బాలపురస్కార్-2024 అవార్డులను అందజేయుటకు గాను ధరఖాస్తులను స్వీకరిస్తుంది. ఇట్టి అవార్డులను నిస్వార్ధమైన సేవలు చేసిన యువ బాలబాలికల వ్యక్తిగత, సంస్థలకు ఇవ్వబడును. ఇట్టి ధరఖాస్తులకు ఐదు నుండి 18వ సంవత్సరముల వయస్సు లోపు గల బాలబాలికలు అర్హులు. ధైర్యసాహసాలు, క్రీడలు, సామాజిక సేవ, సైన్స్ అండ్ టెక్నాలజి, పర్యావరణం, కళలు, సాంస్కృతిక తదితర రంగాలలో ప్రతిభ కనపరచిన బాలబాలికలు, సంస్థలు వారి ధరఖాస్తులను జూలై 31వ తేదీ లోపల https://awards.gov.in వెబ్ సైట్ నందు ధరఖాస్తు చేసుకోగలరని జిల్లా సంక్షేమ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని జిల్లా సంక్షేమ అధికారి, మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్దుల శాఖ, రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.



సూర్యాపేట లో 99 వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ సబ్ రిజిస్ట్రార్

## కలుషిత నీటి సరఫరాపై కదిలిన జలమండలి

నిఘా ఎఫెక్ట్..



**బాగ్అంబర్‌పేట్, జూన్3 (నిఘా న్యూస్):** నిఘా తెలుగు జాతీయ దినపత్రిక పత్రికలో వచ్చిన వార్త కథనానికి అంబర్ పేట్ (అడిక్మెట్) జలమండలి సబ్ డివిజన్ అధికారులు స్పందించారు. బాగ్ అంబర్ పేట్ స్ట్రీట్ నెంబర్ 15గత రెండు నెలలుగా నల్లాలలో కలుషితమైన నీరు సరఫరా అవుతుంది. దీంతో కలుషిత నీరు కాలనీలోని చాలామంది వాంతులు విరోచనాలతో, చర్మ వ్యాధులతో బాధపడుతున్నారు. ఈ విషయమై ఫిర్యాదు చేసిన జలమండలి అధికారులు పట్టించుకోవడం లేదు. దీనిపై స్థానిక కాలనీ వాసులు జాతీయ దినపత్రికకు సమాచారం అందించారు. 'విషం తాగుతున్నారు నిమిషం ఇటు చూడండి' అనే శీర్షికతో సోమవారం నిఘా దిన పత్రికలో వార్త కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన జలమండలి జనరల్ మేనేజర్ రామకృష్ణ, డీజీఎం విష్ణువర్ధన్ రావు, వర్క్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణలు సిబ్బందితో పాటు కాలనీని సందర్శించారు. నల్లాలలో కలుషిత నీళ్లు ఎందుకు వస్తున్నాయనే దానిపై జలమండలి సిబ్బంది చెక్ చేయగా , కాలనీలోని ఓ ఇంటికి సంబంధించిన సెవరేజ్ పైపు లైన్ పగలడం వల్ల నల్లాలలో కలుషితమైన నీరు సరఫరా అవుతున్నట్లు గుర్తించి సిబ్బంది మరమ్మతులు చేపట్టారు. తమ సమస్య పరిష్కారానికి కృషి చేసిన నిఘా దినపత్రికకు కాలనీవాసులు ధన్యవాదాలు తెలిపారు.

## 650 మంది...

# రౌడీ షీటర్ల హౌస్ అరెస్ట్



**విశాఖపట్నం, జూన్ 3 (నిఘా న్యూస్):** 650 మంది రౌడీ షీటర్లను హౌస్ అరెస్ట్ చేసినట్లు విశాఖ నగర జాయింట్ పోలీస్ కమిషనర్ ఫకీరప్ప సోమవారం తెలిపారు. ఈ నెల 4న ఓట్ల లెక్కింపు జరుగుతున్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. 91 సమస్యాత్మకమైన ప్రాంతాలను ముఖ్యమైన నాయకులకు, అభ్యర్థులకు షాడో టీం ఏర్పాటు చేశామన్నారు.

## ఉప్పల్ లో పేకాటరాయుళ్ల అరెస్ట్

### 30 వేల నగదు ఆరు స్మార్ట్ ఫోన్లు స్వాధీనం

**ఉప్పల్, జూన్ 3(నిఘా న్యూస్):** గుట్టుచప్పుడు కాకుండా ఓ హెూటల్లో పేకాట ఆడుతున్న ఏడుగురిని ఉప్పల్ పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం ఉప్పల్ న్యూ భరత్ నగర్ సిగ్మా హెూటల్ రూమ్ నెంబర్ 411 లో పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు ఉప్పల్ పోలీస్ ఆదివారం రాత్రి 7 గంటల ప్రాంతంలో సిగ్మా హెూటల్ పై దాడి చేయగా రూమ్ లో ఉప్పల్ స్వరూప్ నగర్ కు చెందిన తిర్పెల్లి సమ్మయ్య (52), శ్రీనగర్ కాలనీ వాసి గడ్డం ప్రభాకర్ రెడ్డి(63), ఉప్పల్ సరస్వతీ నగర్ కు చెందిన సిక మహేష్(33), సరస్వతి నగర్ కు చెందిన గొరిగే మహేష్ (36), భరత్ నగర్ వాసి పంచేద్దుల ఆంజనేయులు (52), ఉప్పల్ బీరప్ప గడ్డ కు చెందిన గొరిగే ఐలయ్య (53), ఉప్పల్ భరత్ నగర్ కు చెందిన బార్ల కృష్ణ (40) ఏడుగురు వ్యక్తులు డబ్బులు బెట్టింగ్ పెట్టి పేకాట ఆడుతున్నారు. వారిని అరెస్టు చేసి వారి దగ్గర నుంచి రూ.30,770 నగదు ఆరు స్మార్ట్ ఫోన్ లు, రెండు సెట్ల ప్లే కార్డ్స్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని ఎస్ఐ రమేష్ తెలిపారు.



## పోడు రైతులను

# బెదిరిస్తున్న అటవీ శాఖ

- అధికారుల బెదిరింపులను సహించేది లేదు
- అటవీ శాఖ తమ వైఖరిని మార్చుకోవాలి
- పోడు రైతులకు అండగా నిలబడతాం
- సిపిఐ(ఎం) నేత భూక్యా వీరభద్రం




**కారేపల్లి, జూన్ 3 (నిఘా న్యూస్):** కారేపల్లి మండలంలోని పోడు రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడితే సహించేది లేదని, నోటీసులు ఇచ్చి భయభ్రాంతులకు గురి చేస్తున్న అటవీ శాఖ అధికారులు తమ వైఖరిని మార్చుకోవాలని, పోడు రైతులకు సిపిఎం పార్టీ అండగా నిలబడుతుందని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, వైరా నియోజకవర్గం ఇన్చార్జి భూక్యా వీరభద్రం అన్నారు.

గత అనేక దశాబ్దాలుగా పోడు భూములు సాగు చేసి జీవిస్తున్న పేద గిరిజన రైతులను గత పది సంవత్సరాల కాలం గత రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని, వాటిని అధిగమించి తమ భూములు సాగు చేస్తున్న రైతులపై కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం నేడు గత ప్రభుత్వం తరహాలోనే పోడు రైతుల పట్ల వ్యవహరిస్తున్న తీరు సరైంది కాదని పోడు రైతుల ఉద్యమా నేత భూక్యా వీరభద్రం విమర్శించారు.

కారేపల్లి మండల వ్యాప్తంగా పోడు రైతులకు అటవీ శాఖ అధికారులు నోటీసులు ఇచ్చి భూములు ఖాళీ చేయాలని హూకుం జారీ చేయటానికి సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందని ఆయన తెలిపారు. 2016 -17 సంవత్సరంలో కారేపల్లి మండల కేంద్రంలో పోరాడి సాధించుకున్న పోడు భూములను ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చి ఫారెస్ట్ ఆఫీస్ చుట్టూ పేద రైతును తిప్పు కోవటం సరైంది కాదని, ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు తమ వైఖరిని మార్చుకోవాలని హేతువు పలికారు. పోడు రైతులకు ఇచ్చిన నోటీసులు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, అటవీ శాఖ అధికారులు తమ పద్ధతిని మార్చుకోకపోతే రైతుల పక్షాన సిపిఎం నాయకత్వానా రైతులందరినీ ఐక్యం చేసి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని, ప్రభుత్వ, అటవీ శాఖ వైఖరిని తిప్పికొడతామని ఆయన తెలిపారు. పోడు రైతులు రాష్ట్ర ప్రభుత్వం, అటవీశాఖ అధికారుల వైఖరికి భయపడాల్సిన అవసరం లేదని, రైతులకు సిపిఎం అండగా ఉంటుందని సోమవారం భూక్యా వీరభద్రం ఒక ప్రకటనలో తెలిపారు.

## మృతులకు పది లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

### ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి డిమాండ్



**రాజేంద్రనగర్, జూన్ 3 (నిఘా న్యూస్):** మైలార్ దేవుపల్లి డివిజన్ పరిధి బాబుల్ రెడ్డి నగర్‌లో చోటు చేసుకున్న సంఘటన దురదృష్టకరమని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి నానిన చాలా ఏండ్ల క్రింద కట్టిన ప్రహరీ గోడ ఈ రోజు ఉదయం 10 గంటలకు నలుగురు పిల్లలు ఆడుకుంటున్న సమయంలో వారిపై విరిగి పడిందని దీంతో ప్రమాదంలో నూర్జాన్(10) అఫ్రిది పర్వీన్ ఇద్దరు చిన్నారులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ముగ్గురు చిన్నారులు తీవ్రంగా గాయపడ్డారు. మరణించిన కుటుంబానికి ఒక్కొక్కరికి 10లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా చెల్లించాలని అదేవిధంగా ఇంటి యజమాని నిర్లక్ష్యంగానే ఈ ప్రమాదం జరగడానికి ఒక కారణమని ఆయన అన్నారు. పోలీసులు ఇంటి యజమానిపై తగిన చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com